


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 12 జనవరి 2026 | 16 పేజీలు


# యూరియా యాప్‌తో రైతుల తిప్పలు





సూర్య, ముస్తాబాద్

యూరియా యాప్ (ఫర్టిలైజర్ యాప్) వల్ల తెలంగాణ రైతులు యూరియా కొనుగోళ్లను సులభతరం చేసే ఉద్దేశ్యంతో ప్రవేశ పెట్టినప్పటికీ,సాంకేతిక సమస్యలు,యాప్ వాడడంపై అవగాహన లేకపోవడం ,స్మార్ట్‌ఫోన్‌లు లేకపోవడం,యాప్‌లో సాంకేతిక లోపాలు,సైబర్ నేరగాళ్ల బెడద వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనివల్ల సమయం వృథ అవుతోందని,సరైన సమాచారం దొరకడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. 2లో

- సాంకేతిక సమస్యలు,యాప్ వాడడంపై అవగాహన లేకపోవడం...
- స్మార్ట్‌ఫోన్‌లు లేకపోవడం...
- సర్వర్లు సరిగ్గా పని చేయకపోవడం...
- వయసు పైబడిన రైతుల వేలిముద్రలు పడకపోవడం
- వ్యవసాయ శాఖ అధికారులు యాప్ వాడకంపై శిక్షణ ఇవ్వకపోవడం

## చైనా మాంజా కేసులో ప్రధాన సరఫరాదారు అరెస్ట్..

- నిర్మల్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు

సూర్య, మెట్‌పల్లి (వివరాలు లోపలి పేజీల్లో)

## అక్రమ కట్టడాలపై చర్యలేవి?

- నిద్ర మత్తులో అధికారులు
- నోటీసులకే పరిమితం.. చర్యలు శూన్యం

సూర్య, ముస్తాబాద్ (వివరాలు లోపలి పేజీల్లో)

## సర్వేల నివేదికలపై అభ్యర్థుల ఎంపిక

- గెలుపు గుర్రాలకై పార్టీల వెతుకులాట

సూర్య, హుజురాబాద్ (వివరాలు లోపలి పేజీల్లో)

### దొరల మనస్తత్వంతో పదేళ్లు

## ప్రజలను దోపిడీ చేసిన బీఆర్ఎస్

- పేదవాడి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం
- ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడబోతోంది
- అరుదైన భూమి ఖనిజాలను వెలికి తీసే ఆలోచనలు సింగరేణి
- ప్రభుత్వ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా 2లో
- సింగరేణి కార్మికుల సమస్యలను మానవీయ కోణంలో ఆలోచన చేస్తాం
- తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

సూర్య-గోదావరిఖని:






# యూరియా యాప్‌తో రైతుల తిప్పలు

సూర్య, ముస్తాబాద్

**- స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం...**

గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది చిన్న,సన్నకారు రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్‌ఫోన్లు లేవు. కేవలం సాధారణ (కీప్యాడ్) ఫోన్లు మాత్రమే ఉండటంతో యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవడం వారికి సాధ్యపడటం లేదు.

**- స్టాక్ లభ్యతపై స్పష్టత లేకపోవడం...**

యాప్‌లో స్టాక్ ఉన్నట్లు చూపించినా, క్షేత్రస్థాయిలో డీలర్ల వద్దకు వెళ్లేసరికి యూరియా అందుబాటులో ఉండకపోవడం వల్ల రైతులు సమయం, డబ్బు వృధా చేసుకుంటున్నారు.

**- అవగాహన కల్పించడం..**

రైతులకు దీనిపై అవగాహన కల్పించడానికి మరియు సమస్యలను పరిష్కరించడానికి వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో శిక్షణ



ఇవ్వాల్సిన రైతులు కోరుతున్నారు.

**సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉండటం...**

ఫోన్ ఉన్నప్పటికీ,యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేయాలి,రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి మరియు ఆర్డర్ ఎలా ఇవ్వాలో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారు.ఇది వారిని ఇతరుల సహాయం కోరేలా చేస్తోంది.



- శీలం స్వామి. యువరైతు

**సర్వర్ మరియు నెట్‌వర్క్ సమస్యలు...**

గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సిగ్నల్ బలహీనంగా ఉండటం వల్ల యాప్ సరిగ్గా పనిచేయదు. సర్వర్ మొరాయించినప్పుడు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది.



- ఎల్ల భాస్కర్ రెడ్డి రైతు

**వేలిముద్రల సమస్య ( ఈ- కేవైసీ)...**

ఎరువుల కొనుగోలు సమయంలో ఈ-పోస్ ( ఈ-పిఓఎస్) యంత్రాల్లో వేలిముద్రలు పడకపోవడం పెద్ద సమస్యగా మారింది. వయసు పైబడిన రైతులకు లేదా కాయకష్టం చేసే రైతులకు వేలిముద్రలు అరిగిపోవడం వల్ల యాప్‌లో డేటా సరిపోలడం లేదు.



- ఎద్దండి బాల్ రెడ్డి రైతు

# దొరల మనస్తత్వంతో పదేళ్లు ప్రజలను దోపిడీ చేసిన బీఆర్ఎస్

సూర్య-గోదావరిఖని:

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు ఆత్మగౌరవంతో బతికేందుకు ఇందిరమ్మ ఇళ్లు, స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ దొరల మనస్తత్వంతో ప్రజలను దోపిడీ చేసిందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ మేరకు ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, డి.వేణు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి రామగుండం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ లలో రూ.80 కోట్ల 52 లక్షల తో చేపట్టబోయే అభివృద్ధి పనులు, టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.88 కోట్ల 90 లక్షల తో చేపట్టనున్న నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ సరఫరా, ఆర్అండ్ బీ శాఖ ద్వారా చేపట్టనున్న రూ.6.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, 494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు మంత్రులు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ ప్రజలకు రాజ్ ఠాకూర్ లాంటి ఎమ్మెల్యే దొరకడం ఇక్కడి ప్రజల అదృష్టమని, నిత్యం ప్రజల అవసరాలు, సంక్షేమం కోసం ఆలోచన చేసే ఆయన మంత్రులమైన తమను నిత్యం ఊపిరి ఆడకుండా సమస్యలను పరిష్కరించాలంటూ ఒత్తిడి తీసుకురావడం గొప్ప విషయం అని అన్నారు. పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చే క్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే రూ.22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని చెప్పారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేస్తుందని, పేద ప్రజలు నిర్ణీత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసినప్పుడే తమ ప్రభుత్వానికి సంతోషం ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 96 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతినెల ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు. 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్తు, 52 లక్షల పైగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, రూ.8,600 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని ఆయన చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ ఆర్థిక శక్తిగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీపడే రోజులు వస్తాయని భట్టి ఆకాంక్షించారు. రామగుండం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో చేపడతామని, థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తో భావోద్వేగ సంబంధం ఉందని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మంత్రి శ్రీధర్ బాబు కృషి మేరకు రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ఆమోదం



తెలిపిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నే రామగుండం నియోజకవర్గంలో శ్రీపాద ఎల్లంపల్లి, ఎన్టీపీసీ, సింగరేణి, సిమెంట్ ఫ్యాక్టరీ, ఎరువుల కర్మాగారం వంటి ప్రాజెక్టులను ఏర్పాటుచేసి ఇక్కడ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం జరిగిందని, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్లలో ఎటువంటి కొత్త ప్రాజెక్టులు తీసుకురాలేకపోయిందని విమర్శించారు. సింగరేణి కాలరీస్ సంస్థ కాపాడేందుకు అరుదైన భూమి పదార్థాల మైనింగ్ అంటే స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలు, విండ్ టర్బైన్‌లు వంటి ఆధునిక సాంకేతికతలకు అవసరమైన 17 ప్రత్యేక లోహాలను భూమి నుండి వెలికి తీసే మైనింగ్ లో కూడా భాగస్వామ్యం అయ్యేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులకు, జెన్ కో, డిస్కంలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించిందని, అదే రీతిలో రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని ప్రభుత్వం ప్రభుత్వం కల్పిస్తుందని భట్టి విక్రమార్క చెప్పారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి త్వరలోనే కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు, యూనియన్ల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.




# ధర్మ స్వేచ్ఛకు ప్రతీక త్యాగమూర్తి గురు తెగ్ బహదూర్ జీ

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్‌లో నిర్వహించిన 350వ షహీద్ దివస్ శ్రీ గురు తెగ్ బహదూర్ మహారాజ్ విశాల్ కీర్తన దివస్ ర్యాలీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురు తెగ్ బహదూర్ జీ భారతదేశ ధర్మ రక్షకుడిగా, ధర్మ స్వేచ్ఛకు అక్షర రూపంగా నిలిచారని కొనియాడారు. ఇతరుల మత స్వేచ్ఛ కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహానుభావుడు గురు తెగ్ బహదూర్ జీ మాత్రమేనని పేర్కొన్నారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు నిరంకుశత్వానికి ఎదురు నిలబడి, "ధర్మం మారదూ తల నరికినా సరే" అంటూ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరచిపోదన్నారు. ఆయన త్యాగమే ఖాల్సా పంత్‌కు పునాది వేసి, భారతదేశానికి ధర్మ స్వేచ్ఛను అందించిందని తెలిపారు. అన్యాయం ఎదుట మౌనం వీడాలని, ధర్మం కోసం ధైర్యంగా నిలబడాలని గురు తెగ్ బహదూర్ జీ ఇచ్చిన సందేశం నేటికీ మార్గదర్శకమని బండి సంజయ్ పేర్కొన్నారు.

# పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదు

**- ఎంవిఐ కంచి వేణు**

సూర్య, హుజురాబాద్



వాహనాల్లో పరిమితికి మించి లోడ్, ప్రయాణికులను రవాణా చేయడం భారతీయ రహదారి భద్రతా నిబంధనల ప్రకారం తీవ్రమైన నేరం అని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రహదారిపై వాహనాలను ఆపి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. అధిక బరువు వల్ల వాహనం బ్రేకులు సరిగ్గా పడవని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతాయని, పరిమితికి మించిన బరువు వల్ల టైర్లు పేలిపోయే అవకాశం ఉందని, ఓవర్ లోడ్ వాహనాల వల్ల రోడ్లు త్వరగా పాడైపోతాయని అన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు అతిక్రమిస్తే డ్రైవింగ్ లైసెన్స్‌ను మూడు నెలల పాటు రద్దు చేసి, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ లో సూచించిన గ్రాస్ వెహికల్ వెయిట్ ను ఎప్పుడూ మించకూడదని అన్నారు. ప్రయాణికుల వాహనాల్లో సీటింగ్ సామర్థ్యం మేరకు మాత్రమే ప్రయాణించాలని, ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించినప్పుడు, అదనపు లోడ్‌ను డ్రైవర్/యజమాని స్వంత ఖర్చుతో అక్కడే అన్‌లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డుకు ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఎంపిక

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతి అధ్యక్షులు, ప్రజాకవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు, అంతర్జాతీయ స్థాయి వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత నాగుల సత్యం గౌడ్ కు ఇంటర్నేషనల్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో సత్యం గౌడ్ కు అవార్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి అవార్డులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కదిరి వెంకట రమణా రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, దైవజ్ఞ శర్మ, డాక్టర్ శివ, నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీ రామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ సత్యం గౌడ్ రచనలు సామాజిక, ఆధ్యాత్మిక రంగానికి వెలకట్టని విలువలన్నారు. సత్యం గౌడ్ తన రచనల ద్వారా సమాజానికి మేలు చేస్తున్నారని అన్నారు. అనంతరం అవార్డు గ్రహీత సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అనవసర ఆందోళనలను తగ్గించుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత పొందుతారని, ఇతరులకు నష్టం కలిగించకుండా బ్రతికిన వారే గొప్ప వ్యక్తులవుతారని అన్నారు. సత్యం గౌడ్ కు అవార్డు రావడం పట్ల పలువురు మేధావులు, రచయితలు, విద్యాభిమానులు వర్షం వ్యక్తం చేశారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 12 జనవరి 2026 3


# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా 'కూడారై' ఉత్సవం

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని అత్యంత పురాతనమైన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం కూడారై ఉత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే ఈ వేడుకకు పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



-ఘనంగా నిర్వహించిన కోడం అమర్ కుటుంబ సభ్యులు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోడం అమర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కూడారై ఉత్సవం కన్నుల పండువగా సాగింది. ఉదయం నుంచే స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు. కోడం అమర్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు వారికి ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

**-కూడారై ఉత్సవ విశిష్టత**

ధనుర్మాస వ్రతంలో భాగంగా గోదాదేవి రచించిన తిరుప్పావైలోని 27వ పాశురం "కూడారై వెల్లుం శీర్ గోవిందా..." పఠించే రోజును కూడారై ఉత్సవంగా జరుపుకోవడం వైష్ణవ సంప్రదాయం. తన వ్రతం ఫలించి, భగవంతుని అనుగ్రహం లభించిన సందర్భంగా గోదాదేవి ఆనందంతో స్వామివారికి కృతజ్ఞతలు తెలిపే ఘట్టం ఇది.

**-నైవేద్యం ప్రత్యేకం**

ఈ ఉత్సవంలో భాగంగా స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన 'అక్కారవడిశిల్ల (పాలు, నెయ్యి, బెల్లంతో చేసిన విశేష ప్రసాదం) నైవేద్యంగా సమర్పించారు. 'ముప్పై ముగ్గురు దేవతలు మెచ్చేలా, గిన్నె నిండా నెయ్యి వేసి వండిన ప్రసాదం' అని ఈ పాశురంలో గోదాదేవి వర్ణించినట్లుగా, ఆలయంలో భక్తులకు ఈ విశేష ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ వేడుకతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వందలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# నాల్గవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష

**-మాజీ ఎమ్మెల్యే, సంఘీభావం**

**సూర్య, ఇల్లంతకుంట**



మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కై చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం నాల్గవ రోజు కొనసాగింది. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ కార్యక్రమం లో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహా రెడ్డి,మాజీ ఎంపిటిసి ఒగ్గు నర్సయ్య యాదవ్,సామాజిక ఉద్యమ నాయకుడు సావనపల్లి రాకేష్, తిరుపతి రెడ్డి, మ్యాకల మల్లేశం, లింగయ్య, మల్లేశం, శ్రీనివాస్, లతోపాటు ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

**- సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



రానున్న ఎన్నికల్లో సిరిసిల్ల మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయాలని పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని 31 వ వార్డులో కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ 31 వ వార్డు ఇంచార్జ్ ఎండి కాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బూర్ల గంగయ్య సరోజన దంపతులతో పాటు 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ దొరల పాలనకు సమాధి కట్టి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రారంభమైందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిరిసిల్ల మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకునేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూపా తిరుపతిరెడ్డి,జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రచ్చ సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకునూరి బాలరాజు, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం టోనీ,అనాల్దాస్ భాను, బైరినేని రాము తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సర్పంచ్, వార్డ్ సభ్యులను సన్మానించిన అధ్యక్షులు మెంగని రాజు

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెంగని రాజు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నుకోబడ్డ మున్నూరు కాపు సభ్యులు మొర్రాయిపల్లె సర్పంచ్ మెంగనిన శ్రీనివాస్ , ముస్తాబాద్ వరుస సంధ్య, బండి సుమలత. పోతుగల్ ఆది శేకర్, ఆవునూరు బందేల నరసయ్య. మద్దికుంట బత్తుల దేవేందర్. చికోడు బాధ నరేష్..లను ముస్తాబాద్ పట్టణం కేంద్రంలో సంఘం లో ఘనంగా శాలువతో సన్మానించారు,అనంతరం నేటి పత్రికరంగంలో నిజాయితీగా నిర్భయంగా వార్తలు రాస్తూ అందరితో పేరు మన్ననలను పొందుతున్న మేకార్తి పత్రిక శ్రీనివాస్, దబ్బెద రమేష్ (మన ప్రగతి న్యూస్) పాత్రియలను శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సభ్యులు రాజకీయ రంగంలో ఎత్తుకు ఎదగాలని అన్నారు,వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలని అన్నారు, మున్నూరు కాపులు సత్తా చాటాలని అధిక మెజార్టీతో గెలవాలని కోరారు, కుల బాంధవులు అందరూ కలిసికట్టుగా ఉమ్మడిగా ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సభ్యులు. బొప్ప నరసన్న అల్లం లక్ష్మణ్ కుక్కల దేవేందర్ శీలం స్వామి మెంగని మనోహర్ జిల్లెల్ల మల్లేశం తోట ధర్మేందర్ వరద దినేష్ లక్ష్మీనారాయణ రాజ్యం మరిపెళ్లి మధు సుధాకర్ వరి లక్ష్మణ్ బాలయ్య నాగరాజు మెంగని రాజు దేవేందర్ అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్ట్

**- 4గురు నిందితులు రిమాండ్ కు తరలింపు**

**- నిందితుల వివరాలు వెల్లడించిన ఎస్సై అనిల్ కుమార్**

**సూర్య, గంభీరావుపేట**



దొంగతనాలు చేస్తూ జల్సాలకు అలవాటు పడిన నలుగురు దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ పి.అనిల్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్ మేడ్చల్ జిల్లాలో దొంగతనాలు చేస్తున్న జంపయ్య, శంకర్, జయప్రకాష్ శంకర్ లు గంభీరావుపేట మండలంలోని కోళమద్దిలో ఇటీవల మోటార్ దొంగతనం, మల్లారెడ్డిపేటలో గొర్రెల దొంగతనం, జగదాంబ తండాలో మోటార్ దొంగ తనం, ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో వైరు దొంగతనం చేసి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ, తిరిగి ఆదివారం గంభీరావుపేట మండలం సముద్రా లింగాపూర్ గ్రామంలో దొంగతనం చేసే ప్రయత్నంలో పెట్రోలింగ్ పోలీసులకు చిక్కారు. నలుగురి నిందితులపై పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# క్రీడలపట్ల ఆసక్తి చూపాలి

**- సర్పంచ్ శారద అబ్రహం**

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గ్రామ సర్పంచ్ మందల శారద అబ్రహం మల్యాల బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభించడం జరిగింది. ముఖ్యఅతిథిగా సర్పంచ్ మందాల శారద అబ్రహం ఉప సర్పంచ్ అనపర్తి నరేష్, వార్డు సభ్యులు, పార్టీ రేణుక రవి , ఈసారి శిల్ప శ్రీనివాస్ గుంటపల్లి నారాయణ , పిట్ల మనోహర్ , ఏఎంసి డైరెక్టర్ ఈశ్వరి శ్రీనివాస్, తాజా మాజా ఎంపీటీసీ అబ్రహం , బిఆర్ఎస్ నాయకులు ఈర్లపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ లీగ్ స్పాన్సర్ అయినటువంటి కట్కూరి రాజు మెగా 369 డెవలపర్స్ వారి తరపున క్రీడాకారులకు జెర్సీలు అందించి టోర్నమెంట్ను ప్రారంభించారు. ఎ టోర్నమెంట్లో వివిధ క్రీడాకారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక తారుధ్యానికి మరియు మానసిక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని అలాగే పిల్లలను సెల్ ఫోన్ల నుండి నుంచి దూరంగా ఉంచుతాయని చెడు వ్యసనాలు క్రీడల వల్ల దూరం అవుతాయని ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు.

# సకాలంలో రైతులకు నీళ్లు ఇవ్వాలి

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండల వ్యాప్తంగా యాసంగి వరి నాట్లు పూర్తి కావస్తున్న తరుణంలో ప్రధాన రిజర్వాయర్లలో నీళ్ల గణనీయంగా తగ్గడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని సకాలంలో గోదావరి జలాల ను విడుదల చేసి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని చందుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎల్లయ్య మాట్లాడుతూ మండలంలోని నర్సింగాపూర్, జోగాపూర్, బండపల్లి, చందుర్తి రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు గోదావరి జలాలతో నింపి మండల రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ ఏడు తగినన్ని వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు వచ్చే వేసవిలో అడుగంటి ప్రమాదం ఉందని అధికారులు ముందాసుగా స్పందించి గోదావరి జలాలను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విన్నవించారు. అలాగే తక్షణమే రైతు భరోసా విడుదల చేసి చిన్న సన్నకారు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా గత కెసిఆర్ ప్రభుత్వం పనిచేసిందని ఈ సందర్భంగా ఎల్లయ్య గుర్తు చేశారు. రైతుల సమస్యల పట్ల పాలకులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని



సున్నితంగా హెచ్చరించారు. రైతుల పట్ల రైతు సమస్యల పట్ల బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొమ్మునపల్లి రాజశేఖర్, బండి శ్రవణ్ కుమార్, మరాటి భూపతి, బండి దేవరాజు, దొబ్బల ప్రవీణ్, పెద్ది గారి మహేష్, దొబ్బల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

సోమవారం 12 జనవరి 2026 4


## ముఖ్యమంత్రి కి అనుకూలంగా,మద్దతుగా పని చేస్తున్నా

### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

సూర్య,రాయికల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుకూలంగా, మద్దతుగా పని చేస్తున్నానని రాయికల్ మున్సిపల్ పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణ ప్రగతి స్కూల్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మీడి యా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయికల్ పురపాలక సంఘం అభివృద్ధి కి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తానని రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో గతంలో పని చేసిన కాంట్రాక్టర్ లకు 3 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్ లకు చెల్లింపు చేయడం జరిగింద న్నారు.నేడు ఇంకా పనులు జరుగుతు న్నాయని, అగ్రిమెంట్ అయిపోయిన కాంట్రాక్ట లు ఈ ఓ టి కింద అగ్రిమెంట్ పొడిగించి 4 కోట్ల పనులు రాయికల్ పట్టణం లో చేయటం జరిగిందన్నారు. శనివారం రోజున 82 లక్షలతో నూతన పనులకు కలెక్టర్ ద్వారా అనుమతులు రావడం జరిగిందని,రేవంత్ రెడ్డి హయంలో రూ.1 కోటి తో మున్సిపల్ పార్కు అభివృద్ధి చేస్తున్నామని,20 లక్షల తో డివైడర్ పనులు,15 కోట్ల రాయికల్ పట్టణ అభివృద్ధి కి నిధులు మంజూరు అయ్యాయి అన్నారు.15 కోట్ల లో 3.15 కోట్ల సి సి రోడ్లు,డ్రైనేజీ లు పనులు, పట్టణం లో జంక్షన్ ల అభివృద్ధి కి 1 కోటి



కేటాయింపు,5 కోట్ల నిధులు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ కి 4 చోట్ల పెద్ద డ్రైనేజీలకి కేటాయింపు చేయటం జరిగిందన్నారు.వర్షాకాలం లో వరద నీటికి శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేయటం జరిగిందన్నారు.పార్కు ఓపెన్ జిమ్ ల కోసం 50 లక్షలు కేటాయింపు చేయటం జరిగిందని,గ్రేవియార్డ్ అభివృద్ధి కోసం 50 లక్షలు,రాయికల్ రామాజీ పెట్ రోడ్డు కి వీధి దీపాలు లైట్ కోసం 1కోటి రుపాయలు,9 ప్యాకేజీ 15 కోట్ల ఆన్లైన్ టెండర్ లు కూడా అతి త్వరలో నిర్వహిస్తాం అన్నారు.నన్ను గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి చూపిస్తానని,డి52 లో తుమ్ పెట్టి పెద్ద చెరువులో వేసవి లో జలకళ సంతరించేలా చేయటం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి ముఖ్యమంత్రి కావడం తో రాయికల్, జగిత్యాల మున్సిపాలిటీ ల అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.2025 జూలై నుండి అన్ని వార్డులలో 6 కోట్ల 42 లక్షలు పనులు జరిగాయని,రాబోయే రోజుల్లో 15 కోట్ల తో మరింత అభివృద్ధి సాధ్యం అన్నారు.నేను ఎమ్మెల్యే గా రాయికల్ పట్టణం లో 27 కోట్ల పనులు పూర్తయ్యి పురోగతి లో ఉన్నాయన్నారు. స్తానిక నాయకులకు గతంలో నుండి కాంగ్రెస్ పార్టీ తో పని చేసిన అనుబంధం ఉందని, ప్రభుత్వం బలోపేతం అయితేనే పార్టీ బలంగా ఉంటుందన్నారు.బి అర్ ఎస్ హయంలో అన్ని పార్టీల నుండి గెలిచిన వాళ్ళను పార్టీ లోకి తీసుకొని మంత్రి పదవులు కూడా ఇచ్చారని, ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా అని తాను మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను మీడియా ముఖంగా కోరారు.ప్రభుత్వం తో కలిసి పని చేయటానికి యువత,సీనియర్ నాయకులు ముందుకు రావాలని, అన్ని వేళలా అందుబాటులో ఉండి సేవా చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోర హనుమండ్లు,గంద్ర రమాదేవి అచ్యుత రావు, ఏనుగు మల్లారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, నాయకులు కోల శ్రీనివాస్, మ్యకల కాంత రావు,సింగని రమేష్, మోర రామ్మూర్తి, మహేందర్ బాబు,ఆడిపూ లక్ష్మీ నారాయణ,రాజేష్, చంద్ర తేజ, పటేల్ శివ,సంజీవ్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖచ్చితంగా పోటీలో ఉంటా...గెలిచి చూపిస్తా

### - కాంగ్రెస్ నాయకులు మహ్మద్ షాకీర్ సిద్ధికి

సూర్య మెట్‌పల్లి



త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ ఇచ్చిన ఇవ్వకపోయినా 12వ వార్డు అభ్యర్థిగా ఖచ్చితంగా పోటీలో ఉండి గెలిచి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసం వద్ద 12వ వార్డు ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానిగా ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ లలో వివిధ పదవులు చేపట్టి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లకు అభిమానిగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని వార్డు సభ్యునిగా, ఎంపీటీసీగా, కౌన్సిలర్ గా ఐదు పర్యాయాలు విజయం సాధించానని. తన భార్య ఫర్జానా బేగం కౌన్సిలర్ గా 12వ వార్డును పట్టణంలో ఏ వార్డులో జరిగిన విధంగా అభివృద్ధి చేశానని. కౌన్సిలర్ గా పదవీకాలం ముగిసి నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ల సహకారంతో 12వ వార్డులో సీసీ రోడ్డు, మురుగు కాలువలు నిర్మించి వర్షాకాలంలో వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టానని 24 గంటలు ప్రజా సేవ చేసే వాడినని ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా వార్డు ప్రజలు తనను హక్కును చేర్చుకొని ఆదరిస్తారని. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీలో నిలచి విజయం సాధిస్తానని తెలిపారు.

## కోరుట్ల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

సూర్య కోరుట్ల



కోరుట్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేసే దిశగా కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు సూచనతో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యం లో ఆదివారం కోరుట్ల పట్టణ కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ కోసం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో కలిసి 33 వార్డుల కలిసి సుమారు 200 దరఖాస్తులను స్వీకరించామని జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎవరికి టికెట్ వచ్చిన సమన్వయంతో ఏకతాటిపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కూడా రాబోయే రోజుల్లో తప్పకుండా ఏదో ఒక అవకాశం కల్పిస్తామని సూచించారు. జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ గా దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా కస్తూరి రమేష్

సూర్య కోరుట్ల



కోరుట్ల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా కోరుట్ల పట్టణానికి చెందిన న్యాయవాది కస్తూరి రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భ ంగా కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కస్తూరి రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి కోరుట్ల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా తన నియామకానికి సహకరించినందుకు కస్తూరి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోరుట్ల బార్ అసోసియేషన్ ఏజిపి గోనె రాజేష్ ఖన్నా, కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంఘం క్యాలండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సూర్య,రాయికల్



రాయికల్ మండల ఆర్.ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ రూపొం దించిన క్యాలెండరు ను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు చెలిమేల మల్లేశం,ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్,కోశాధికారి మహ్మద్ సమీర్, ఉపాధ్యక్షులు వేముల రాము,సంయుక్త కార్యదర్శి ధనకంటి ప్రవీణ్,గౌరవ సలహాదారులు పిపోజి మహేందర్ బాబు,మోర వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు సల్లూరి తిరుపతి,కార్యవర్గ సభ్యులు పారిపెల్లి మహేష్,బోగ రాము,బైరి సుకేష్,మోర శంకర్,రోండ్ల రాజేశం, కాయితి సంజీవ్,నామ్ శ్రీనివాస్,అజయ్,జంగిలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కుడారై మహొత్సవం

సూర్య,రాయికల్



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం కుడారై మహొత్సవం పండితులు రామ కృష్ణ మాచార్యులు, వెంకటర మణాచార్యులు,వెంకట కృష్ణచార్యులు ఆధ్వ ర్యంలో కనుల పండుగగా నిర్వహించారు.కొత్త పాత్రలలో పాయసమును ఉంచి స్వామివారికి నైవేద్యమును సమర్పించారు.అనంతరం భక్తులందరికీ పాయసం పాత్రలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయి కృష్ణ,ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, రఘునాథ ఆచార్యులు, సురకంటి నాగిరెడ్డి,కనపర్తి శ్రీనివాస్,ఉట్నూరి గంగాధర్ నాయకులు సాయ గౌడ్,గంగారెడ్డి,సామల వేణు, కొల్లూరు వేణు,అనుపురం లింబాద్రిగౌడ్, నారాయణరెడ్డి,రాజారెడ్డి వివిధ గ్రామాల యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తరలి వెళ్లిన ఓసిలు

సూర్య జగిత్యాల ప్రతినిధి



వరంగల్ లో నిర్వహి ంచిన ఓసి ల సింహా గర్జన బహిరంగ సభకు జగిత్యాల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో తరలి వెల్లారు. జగిత్యాల జిల్ల నలుమూలల నుండి ఓసి లు బస్సులు, కార్లు తదితరు వాహనాలను స్వంతంగా సమాకూర్చుకుని పెద్ద ఎత్తున వెళ్లారు. ఓసి జేఏసీ నేతలు ఎన్నం కిషన్ రెడ్డి, మహంకాళి రాజన్న, అయిల్నేని సాగర్ రావు,సిరిసిల్ల రాజేందర్ శర్మ, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,మోతే ఉమాపతి శర్మ, గడ్డం భాస్కర్ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సంత గౌతమ్ రెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్, బండారి చంద్రశేఖర్, నారాయణ రెడ్డి,రాజేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, కొండల్ రెడ్డితో పాటు పెద్ద ఎత్తున నాయకులు తరలివెల్లారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 12 జనవరి 2026


# మున్సిపల్ ఎన్నికల్లో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి మెజారిటీ సీట్లు సాధించాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ నాగపురి రాజమౌళి గౌడ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి లు పిలుపునిచ్చారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ నాగపురి రాజమౌళి గౌడ్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను




పూర్తిస్థాయిలో ప్రజలకు వివరించి ఓటర్ల మెప్పు పొందాలని సూచించారు. దేశం కోసం నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలతో ప్రజల్లోకి వెళ్లాలని, ప్రణాళిక బద్దంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తే విజయం తథ్యం అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమల్ల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్, సౌదరి మహేందర్, కాసగోని నిర్మల, నల్ల మనోహర్ రెడ్డి, శివంగారి సతీష్, వెంకట క్రిష్ణ, బెజ్జంకి దిలీప్, జీవన్ ప్రకాష్ రెడ్డి, మంతెన కృష్ణ, క్రాంతి ఠాకూర్, గుడికందుల సాయికృష్ణ, జాపతి రాజేష్, పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపల్ కార్యకర్తలు, ఆశావాహులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొట్లపల్లిలో ముగ్గుల పోటీలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తుల మనోహర్ రావు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 2000 వేలు, ద్వితీయ బహుమతి 1000 రూపాయలు, తృతీయ బహుమతి 500 రూపాయలతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఇవ్వనున్నట్లు సర్పంచ్ మనోహర్ రావు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఒడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



దేశ ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగలించిన స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ అన్నారు. ఆదివారం ఒడ్డె ఓబన్న 219 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న చేసిన పోరాటం భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో మరువలేనిదని పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, త్యాగాలు నేటి యువతకు ఆదర్శం గా నిలుస్తాయని అన్నారు. ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించిన మహనీయుడిగా వడ్డే ఓబన్నను గుర్తు చేసుకున్నారు. ఆయన జీవితం నుంచి అందరూ స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. బలహీనవర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆయన జీవితం, చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోబీసీ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ నేత,అధికార ప్రతినిధి డాక్టర్ కంకటి శ్రీనివాస్ మొదలైన వారు పాల్గొన్నారు.

## 20న ఛలో ఇందిరాపార్కు పోరు దీక్షను విజయవంతం చేయండి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో, జనవరి 20న చలో ఇందిరా పార్క్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిరుద్యోగ కళాకారుల సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష -- చలో ఇందిరాపార్క్ పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్రం ఏర్పడినా తమ జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని నిరుద్యోగ కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ ఈ దీక్ష చేపట్టనున్నామని వారు తెలిపారు. తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ లో కరపత్రం ఆవిష్కరించమన్నారు. నిరుద్యోగ కళాకారులు భారీ సంఖ్యలో హాజరై దీక్ష విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావుకి వినతి పత్రము అందజేశామని, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తమకు పరిష్కారం చూపించాలని వారిని విజ్ఞప్తి చేశామని తెలిపారు.

## దేవస్థాన డైరెక్టర్ నరెడ్ల శ్రీనివాసరావుని సన్మానించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సెంటినరీ కాలనీకి చెందిన ఆర్జీ-3 ఐఎన్టీ యూసీ బ్రాంచ్ కార్యదర్శి, పురిగిరి క్షత్రియ పెరిక రాష్ట్ర సహాయ కార్యదర్శి నరెడ్ల శ్రీనివాసరావుని ఆదివారం సుందిళ్ల గ్రామంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి, నిత్య పూజల పటిష్టతకు కృషి చేస్తానని తెలియజేసి తన నియామకానికి సహకరించిన ఆర్జీ-3 ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గడ్డం తిరుపతి యాదవ్ నేతృత్వంలో కాంగ్రెస్ సభకు తరలిన నాయకులు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



8 ఇంక్లైన్ కాలనీ 16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో గోదావరిఖని కాంగ్రెస్ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు విజయ్ కుమార్, రమేష్, వినయ్, అంజిబాబు, కిరణ్, ప్రవీణ్ రెడ్డి, నరేష్, రాజనర్సన్న, ప్రవీణ్, వెంకటేష్, శ్రీను, మహేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో ర్యాలీగా వెళ్లి బహిరంగ సభలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎలిగేడు లో సర్పంచ్ లకు సన్మానం

**- నా నేస్తం చాటిటేబుల్ ట్రస్ట్ సన్మానం**

**సూర్య ఎలిగేడు**

మండల కేంద్రం లో నా నేస్తం చారిటేబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ లైన కప్పల ప్రవీణ్, కవ్వం పల్లి బాపయ్య, మారం కొంరయ్య, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, మద్దెల రమాదేవి, ఏలేటి వెంకట్ రెడ్డి, రంగు లత, మామిడి శైలజ, సిద్ది తిరుపతి, గోపు రజిత లను ఆదివారం శాలువాల తో సత్కారించి ఘసుధాకర్ రావుసన్మానించారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ నిర్వాహకులు కట్ల సత్య నారాయణ, వీర గోని లక్ష్మి నారాయణ, బూర్ల వెంకటేశ్వర్లు, తానిపర్తి సుధాకర్ రావు, రంగు రాములు, తీట్ల రమేష్, అశోక్, ఢిల్లేశ్వర్ రెడ్డి, పల్లె వీరన్న, సత్యనారాయణ, రాజశేఖర్, తీట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞాన విహార యాత్రలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట పాఠశాల విద్యార్థులు ఆదివారం విహార యాత్రకు వెళ్లారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట నుంచి 45 మంది విద్యార్థులు 5 గురు ఉపాధ్యాయులు ప్రముఖ రామోజీ ఫిలిం సిటీని, హైదరాబాద్ లోని కొన్ని స్థలాలను సందర్శించడం జరిగింది. హైదరాబాదులోని బిర్లా మందిర్,బిర్లా సైన్స్ మ్యూజియం ఎన్టీఆర్ స్టాచ్, అంబేద్కర్ స్టాచు, జంతు ప్రదర్శనశాలను సందర్శించడం జరిగింది. వీరు సైన్స్ మ్యూజియంలోని చాలా రకాల ఉపకరణాలను నిత్యం పాఠ్యాంశాలోని ఉన్నటువంటి అంశాలను పరిశీలించడం జరిగింది. అలాగే రామోజీ ఫిలిం సిటీ ని కూడా సందర్శించి చాలా మంచి అనుభూతిని పొందడం జరిగింది. విద్యార్థులతో పాటుగా ఉపాధ్యాయులు మల్కా రామ్ కిషన్ రావు, శ్రీనివాస్, శ్రీదేవి ,గీతాదేవి, రాజ కొమురయ్య పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ విహారయాత్ర తమకు ఎంతో అనుభూతిని ఇచ్చిందని విద్యార్థులు తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాలపు శిబిరం ముగింపు

**సూర్య - పెద్దపల్లి రూరల్**




గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు మండలంలోని రంగాపూర్ గ్రామంలో గత వారం రోజులుగా చేపడుతున్న జాతీయ సేవ పథకం ఎన్ ఎస్ ఎస్ శీతాకాల శిబిరం ఆదివారం తో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గంట రమేష్, ఉపసర్పంచ్ కొండా శ్రావణ్ లు హాజరయ్యారు. గాయత్రి డిగ్రీ కళాశాల అధినేత అల్లేంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యతోపాటు సామాజిక సేవ చేయడానికి ఈ జాతీయ సేవ పథకం ఒక వేదిక లాంటిందని ఇందులో ఉన్న మంచి అలవాట్లు నేర్చుకొని భవిష్యత్తు లో సేవ దృక్పతం తో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులను అందజేశారు. సర్పంచ్ గంట రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చాలా అద్భుతంగా సేవ చేశారని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ విజేందర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంఏ సమద్, అధ్యాపకురాలు, ఆమని పాల్గొన్నారు.

# కులాంతర వివాహాలు...అందని ప్రోత్సాహకాలు

## - ఆరేళ్ళుగా ఎదురుచూపులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కుల వివక్షతను నిర్మూలించేందుకు కులాంతర వివాహం చేసుకున్న వారికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తు ప్రోత్సాహిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కార్యచరణ అమల్లో మాత్రం ఏళ్లు గడుస్తున్నా సాయం అందడం లేదు.పంపిణీ కేవలం కాగితాలకే పరిమితమయ్యింది.2019 నుంచి ఉమ్మడి జిల్లా పరిధిలో ఆర్థిక సాయం కోసం ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల కార్యాలయాల చుట్టూ తిరుగుతునే ఉన్నారు. ఆరేళ్లుగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు టీ బీసీ జేఏసీ తరపున వినతిపత్రాలు సమర్పిస్తున్నా నిధులు మంజూరు కావడం లేదని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన కులాంతర వివాహాల దంపతుల సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు.

**- ఉమ్మడి జిల్లాలో దరఖాస్తుల పెండింగ్ వివరాలు...**

జగిత్యాల జిల్లాలో ఎస్సీ దరఖాస్తులు 258 ఉండగా,ఎస్టీ దరఖాస్థులు 47 పెండింగ్ లో ఉన్నాయి.జగిత్యాల జిల్లాలో ఎస్సీ దరఖాస్తులు 210 ఉండగా ఎస్టీ దరఖాస్తులు 38 పెండింగులో ఉన్నాయి. సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ దరఖాస్తులు 181 ఉండగా ఎస్టీ దరఖాస్తులు 31 పెండింగులో ఉన్నాయి.పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ దరఖాస్తులు 183 ఉండగా ఎస్టీ దరఖాస్తులు 33 పెండింగులో ఉన్నాయి.

**- ప్రోత్సాహకాలకు మార్గదర్శకాలు ఇలా...**

కులాంతర వివాహాలు చేసుకున్న ఇద్దరిలో ఎవరైనా ఎస్సీ సామజిక వర్గం వారైతే ఎస్సీ సంక్షేమ శాఖ కు,బీసీ అయితే బీసీ సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఎస్సీ సంక్షేమ శాఖ తరపున రూ.2.50 లక్షలు,బీసీ సంక్షేమ శాఖ తరపున రూ.10 వేయిల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోంది. ఉమ్మడి జిల్లా పరిధిలో ఎస్సీ సంక్షేమ శాఖ లో 832 ,బీసీ సంక్షేమ శాఖలో 149 దరఖాస్తు దారులు ఆరు సంవత్సరాలుగా ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఏటా కులాంతర వివాహాలు చేసుకునే వారి సంఖ్య పెరుగుతున్నా సాయం పెంపు చేయని పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా 2019 లో టీ బీసీ జేఏసీ వినతి మేరకు తెలంగాణ ప్రభుత్వంలో గతంలో ఉన్న ఆర్థిక సాయాన్ని రూ.50 వేయిల నుంచి రూ.2.50 వేలకు పెంచారు.దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ ఆర్థిక సాయం మంజూరు చేయాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు సైతం జారీచేశారు.ఆదేశాల మేరకు ప్రతి జిల్లాకు రూ.50 లక్షలు మంజూరు చేసినప్పటికీ సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని చక్క బడ్డాక వచ్చిన బడ్జెట్ ప్రకారం అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

**లబ్దిదారులకు వెంటనే సాయం అందించాలి**
**- హరి అశోక్ కుమార్,అధ్యక్షుడు టీ బీసీ జేఏసీ**



కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ఆరేళ్ళుగా ఆర్థిక సాయం అందడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు పోగా సత్వరం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాకి రూ.50 లక్షలు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు. అయినప్పటికీ ఇంకా సాంకేతిక సమస్యలు అంటూ అధికారులు మంజూరు లో జాప్యం చేయడం శోచనీయం. వచ్చిన బడ్జెట్ ప్రకారం లబ్దిదారులకు ఆర్థిక సాయం అందించాలని టీ బీసీ జేఏసీ తరపున అధికారులను కోరుతున్నాం.

# గెలుపుకు పునాదులు బూత్ కమిటీలు.

## - బూత్ కమిటీ సభ్యుల కృషితోనే అధికారం. - జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న బీజేపీ బూత్ కమిటీలే రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకువస్తాయని అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బూత్ నిర్మాణ అభియాన్ జిల్లాస్థాయిలో జరిగిన కార్యశాలలో ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన ఛత్తీస్గఢ్, ఉత్తర ప్రదేశ్,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల్లో బూత్ నిర్మాణ కమిటీలు సంఘటితంగా ఉండడం వల్లనే విజయం సాధించడం జరిగిందని తెలంగాణాలో రానున్న మున్సిపల్,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బూత్ కమిటీలు పటిష్టంగా ఉన్నప్పుడే విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలో అస్సాం రాష్ట్రంలో బిజెపి పార్టీకి ఒక్క వార్డు సభ్యులు కూడా లేరని కాని హేమంత్ బిశ్వా నేతృత్వంలో బూత్ కమిటీలు పటిష్టంగా ఏర్పాటు చేయడం వల్లనే బిజెపి అధికారంలోకి రాగలిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే అధికారంలోకి రాబోతుందని చెప్పడానికి రాష్ట్రంలోని ముప్పై ఆరు వేల బూత్ లకు గాను పన్నెండు వేల బూత్ లు గెలిచామని ఆరు వేల బూత్ లలో రెండవ స్థానం సాధించి కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు బిజెపి అని ప్రజలు నిరూపించారని అన్నారు.గత ఇరవై సంవత్సరాల లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అవకాశవాద రాజకీయాల కోసం పొత్తు పెట్టుకొని ఇప్పుడు నువ్వు కొట్టినట్టు చేయి నేను ఏడ్చినట్టు చేస్తా అన్నట్టు రాజకీయాలు నెరుపుతున్నారని విమర్శించారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ బూత్ నిర్మాణ అభియాన్ కమిటీ జిల్లా కో కన్వీనర్లు సాంబారి కళావతి,కార్యదర్శులు తుకారాం గౌడ్, బెజ్జారపు లవణ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొక్కు గంగాధర్, ఆముద రాజు, అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు మహిళా నాయకురాల్లు భాను ప్రియ, గడ్డల లక్ష్మి, మేకల లక్ష్మి పాల్గొన్నారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

## - 15వ వార్డు బీజేపీ ఇంచార్జీ అరిగెల రాకేష్

**సూర్య మెట్‌పల్లి:-**



వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు తనవంతు కృషి ఉంటుందని 15వ వార్డు బీజేపీ ఇంచార్జీ అరిగెల రాకేష్ అన్నారు. గత కొన్ని రోజులుగా పట్టణంలోని 15వ వార్డులో గల మార్కండేయ దేవాలయం వద్ద డ్రైనేజీ ప్రమాదకరంగా ఉండడంతో స్పందించిన 15 వ వార్డు బీజేపీ ఇంచార్జీ అరిగెల రాకేష్ ఆ మురికి కాలువ పైన ప్రత్యేకంగా సిమెంట్ పై కప్పులను ఏర్పాటు చేయించారు. గత కొన్ని రోజులుగా అక్కడ మురికి కాలువ ప్రమాదకరంగా ఉండడంతో వాహన చోదకులకు, ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ఆయన గుర్తించారు. ప్రజలకు సదరు మురికి కాలువ ద్వారా ఇలాంటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో తన సొంత నిధులు వెచ్చించి మురికి కాలువ పైన సిమెంటు పైకప్పులను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా వార్డులో వీధి దీపాల సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, త్వరలోనే సమస్యను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాగా గత కొన్ని నెలలుగా ప్రమాదకరంగా ఉన్న మురికి కాలువ పైన సిమెంటు పైకప్పులను 15వ వార్డు బీజేపీ ఇంచార్జీ అరిగెల రాకేష్ ముందుకు వచ్చి ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి ముందుండి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# బతికుండగానే సమాధి నిర్మించుకున్న ఇంద్రయ్య మృతి పట్ల సంతాపం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో బతికుండగానే సమాధి నిర్మించుకున్న నక్క ఇంద్రయ్య అనే సీనియర్ సిటీజేన్స్ జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షుడు శనివారం రాత్రి మృతి చెందగా ఆదివారం ఆయన 5 గుంటలలో కట్టుకున్న సమాధిలోనే ఆయన భౌతిక కాయాన్ని ఖననం చేశారు. జగిత్యాల జిల్లా సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో నక్క ఇంద్రయ్యమృతి పట్ల సంతాప సమావేశం నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇంద్రయ్య గత 45 ఏళ్ల కిందట దుబాయ్ కు కూలీగా వెళ్లి అక్కడే కాంట్రాక్టర్ గా ఎదిగి కోట్లు సంపాదించారని, లక్ష్మీ పూర్ లో ఒక చర్చి కట్టించి ప్రముఖ సినీ నటి జయసుధతో ప్రారంభించారని,.గ్రామ సింహ ద్వారం తో పాటు గ్రామంలో స్కూలు, అంబెద్కర్ విగ్రహం ఏర్పాటు,పలు సామాజిక సేవలు చేసి ప్రజాదరణ పొందాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్,పూసాల అశోక్ రావు, వి.ప్రకాష్ రావు,సంజీవ రావు, ఎమ్.డి.యాకూబ్, సత్యన్నారాయణ,పబ్బా శివానందం, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# మేరు సంఘంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని ద్వారకనగర్ మేరు సేవా సంఘ భవనంలో ఆదివారం మకర సంక్రాంతి సందర్భంగా మేరు సంఘ హడక్ కమిటీ మహిళ నాయకులు గట్ల మాధవి ప్రతాప్, పోల్కం. గంగ భవాని పర్యవేక్షణ లో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగిత్యాల నియోజవర్గ బిజెపి ఇన్చార్జ్ భోగ శ్రావణి ప్రవీణ్ , కళావతి, పద్మక్క, ముగ్గులను పరిశీలించి వారికి జడ్జిమెంట్ చేసి బహుమతులు ప్రధానం చేయడం. మొదటి బహుమతి గట్ల హన్సిక, రెండో బహుమతి సంగ సునీత, మూడో బహుమతి ఓదెల దీపిక, కన్సిలేషన్స్ బహుమతులు కూడా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి బహుమతులను ముంబాయి కి చెందిన గట్ల. శ్రీనివాస్ అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఆడహక్ కమిటీ కన్వీనర్ వెన్న. మహేష్, కమిటీ సభ్యులు వోదెల. గంగాధర్, రాగిల్ల. వెంకటేష్,రాపర్తి. నగేష్ మేరు సంఘం మాజీ పట్టణ అధ్యక్షులు మాడిశెట్టి. మల్లేశం,గట్ల. రమేష్, కుల పెద్దలు మాడిశెట్టి. రమేష్, రాయిల్ల. నారాయణ, రాపర్తి. గణేష్, గట్ల. ప్రతాప్ పలువురు కుల పెద్దలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి నిర్వహించారు శాస్త్రిజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, నాయకులు మాట్లాడుతూ ఆయన సాహసోపేతమైన త్యాగం అసంఖ్యాక ప్రజలలో దేశభక్తిని రగిల్చిందని మరియు ప్రతి భారతీయుడి హృదయంలో ఆయన నివసిస్తున్నారని అన్నారు. ప్రధాన మంత్రి సరళతను గుర్తు చేసుకుంటూ, లాల్ బహదూర్ శాస్త్రి భారతదేశాన్ని విజయవంతంగా మార్చిన మరియు "జై జవాన్ జై కిసాను వంటి నినాదాలు ఇచ్చిన కారణంగా దేశం పట్ల ప్రభావవంతమైన సిద్ధాంతాలను అనుసరించడంలో ఎల్లప్పుడూ ప్రసిద్ది చెందారని అన్నారు.గాంధేయ నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి తన జీవితమంతా సరళత, మానవ సేవకే అంకితం చేశారని కొనియాడారు. అతను తన జీవితాన్ని సంపద మరియు శ్రేయస్సు కోసం కాకుండా తన ఆదర్శాల కోసం జీవించాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పొచామల్లు , వేముల దేవరజశీ, మహేష్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, మడిషెట్టి మల్లేశం, బసెట్టి ధుబ్బరజం, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం, గధసు భూమయ్య , చిత్నేని పురుషోత్తం రావు, ఎండీ శేమియుద్దిన్, టునికి అంజన్న, సంపత్ రావు, కొత్తకొశీడ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

## - చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం

**సూర్య, గంగాధర**



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం ఇస్లాంపూర్ గ్రామం లో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. గ్రామాల్లో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి పల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ బారాజు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సుంకే రవిందర్, స్థానిక ఎమ్మార్వో అంబటి రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,వెలిచాల తిర్మల్ రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్,రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన సర్పంచులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం రంగారావుపల్లి సర్పంచ్ దాసరి శంకరయ్య ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగాధర లోని ప్రజా కార్యాలయంలో సర్పంచ్ శంకరయ్యకు ఎమ్మెల్యే కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## పల్లెల్లో కార్పొరేట్ వైద్యం

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో.. ధ్రువ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సంస్థ ఎండి ..డాక్టర్ శ్రీకర్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో 250 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నిరు పేదలకు వైద్య శిబిరం ఓ వరం లాంటిదని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పొన్నం సునిత అనిల్ గౌడ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్,వార్డు సభ్యులు బుజ్జ శ్రీనివాస్, సుదగోని పర్షరాములు, దరిపల్లి రమ్యశ్రీ, దుర్గం హైమావతి, పోతుగంటి రమేష్,నాంపల్లి శంకరయ్య ,నార్ల అశోక్, గుర్రం జగదీష్,కమ్మం సుధాకర్, బౌతు గంగాధర్,సుదగోని సది,ధరిపెల్లి వేణు, బినపెల్లి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, ఇల్లంతకుంట**



టీపీసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకమైన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ నాయకులు కలిసి పూల బోకెను అందజేశి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి , సిరిసిల్ల ఏఎంసీ డైరెక్టర్ ఆరేపల్లి బాలు , కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, తదితరులున్నారు.

## ఐఎంఏ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య, కరీంనగర్**





కరీంనగర్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (IMA) ఆధ్వర్యంలో మకర సంక్రాంతి సంబరాలు కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్‌కు చెందిన వైద్యులు తమ కుటుంబాలతో కలిసి పాల్గొని పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా సకినాలు, ఉప్పుడుపిండి, కుడుములు వంటి సంప్రదాయ తెలంగాణ వంటకాలను ఏర్పాటు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే హరిదాసు, డుడ్డు బసవన్న ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు సందడి చేశాయి. అదేవిధంగా గాలిపటాల పండుగ (కైట్ ఫెస్టివల్), స్లో బైక్ పోటీలు నిర్వహించి పాల్గొన్న వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమాన్ని ఐఎంఏ కరీంనగర్ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, కార్యదర్శి మహేష్, కోశాధికారి డాక్టర్ నీలిమ సమర్థవంతంగా నిర్వహించారు. సంప్రదాయాలు, సంస్కృతి, కుటుంబ అనుబంధాలను మరింత బలపరిచేలా నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలు అందరిని మంత్రముగ్ధులను చేశాయి.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల మల్లాపూర్ గ్రామ పద్మశాలి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తుమ్మ రాజు, కార్యదర్శిగా తుమ్మ శ్రీనివాస్, డైరెక్టర్ గా పులి సత్యనారాయణ, తుమ్మ వీరేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ నాయకురాలు

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో తిమ్మాపూర్ మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాచపల్లి సరిత ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో కలిసి ముగ్గులు వేసి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు, సంక్రాంతి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ పోటీలను అభినందించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో తిమ్మాపూర్ మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాచపల్లి సరిత ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో కలిసి ముగ్గులు వేసి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు, సంక్రాంతి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ పోటీలను అభినందించారు.

## ముగ్గుల పోటీలు

**సూర్య, గన్నేరువరం**



సంక్రాంతి పండుగ సందర్భంగా గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కల్లం అనిత, వార్డు సభ్యులు మల్లీశ్వరీ, కోమల, రమేష్, గ్రామ ప్రజలు ప్రవీణ్, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, అనిల్, మనోజ్, అరుణ్, తిరుపతి, మహిళలు విద్యార్థినులు పాల్గొన్నారు..

## యుటిఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య, కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ని మానకొండూరు శాసనసభ్యులు,టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించిందన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్ లతోపాటు నూతన నియామకాలు సైతం చేపట్టిందన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ తో విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టబోతుందన్నారు.ఇట్టి కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్లల కుమార్ ట్రెస్మిన్ రాష్ట్ర కార్యదర్శి భూపేందర్ కౌర్, ఎంజెపి రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్,టెస్మిన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఒల్లాల శ్రీనివాస్,కరీంనగర్ అర్బన్ బాధితులు సారయ్య, మానకొండూరు బాధ్యులు లఖాన్ బాబు,యుటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**సూర్య, కరీంనగర్**



రేనాటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఘనంగా జరిగాయి. కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటం చేశారని అన్నారు. ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచిన యోధుల్లో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. వడ్డే ఓబన్న కేవలం వడ్డెర కులానికి కాకుండా భారతదేశ ప్రజలందరి బానిస సంకెళ్ళ నుండి విముక్తి కోసం తెగించి పోరాడిన యోధుడు అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ జయంతిని అధికారికంగా నిర్వహించడం మంచి విషయమన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఎం.అనిల్ ప్రకాష్ జిల్లా వడ్డెర సంఘం ప్రతినిధులు బి. సమ్మయ్య, సిహెచ్ రాజ్ కుమార్, సిహెచ్ పద్మ, ఓ రమేష్, ఎస్. ఉప్పలయ్య పాల్గొన్నారు.

## యువకుడి మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ కి చెందిన బత్తుల వినయ్(30) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఎస్టి2-607 క్వార్టర్ లో నివాసం ఉండే ఇతను గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# అక్రమ కట్టడాలపై చర్యలేవి?

## - నిద్ర మత్తులో అధికారులు - కుర్చీలకే పరిమితమై, చోద్యం చూస్తున్న అధికారులు
## - నోటీసులకే పరిమితం.. చర్యలు శూన్యం

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల పరిధిలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.రోడ్లను కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.ప్రభుత్వం అనుమతి లేకుంటే అక్రమ కట్టడాలను నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని సూచించినా అధికారులు మాత్రం నిద్రమత్తు వదలడం లేదు.మండల పరిధిలో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి.. కార్యాలయాల కుర్చీలకే పరిమితం అవుతున్నారు. కిందిస్థాయి సంబంధిత ఉద్యోగులు అక్రమంగా నిర్మిస్తున్న గృహ యాజమానులకు నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తూ విధులను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు, కాసులకు కక్కుర్తి పడి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. నూతన పాలక వర్గ సభ్యులు,పారిశుద్ధ్య సమస్యల గురించి మండలంలోని ప్రతి వీధులలో రోజు తిరుగుతున్న పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరిస్తున్నారు గాని,వీధులలో నిర్మిస్తున్న






అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకపోవడంతో ప్రజలలో ఆందోళన నెలకొంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు కార్యాలయాల నుంచి బయటకు వచ్చి,అక్రమ నిర్మణాలపైకొరఢా ఝుళిపించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**



నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, నిరుపేదలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైన 21 చెక్కులను నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, నిరుపేదలు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆర్థికంగా కృషి చేస్తుందన్నారు. మండల కేంద్రంలో దాదాపు 7 లక్షల 50వేల రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వేల నివేదికల పై అభ్యర్థుల ఎంపిక

## - గెలుపు గుర్రాలకై పార్టీల వెతుకులాట

**సూర్య, హుజురాబాద్:**

మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించి మున్సిపాలిటీ పీఠంపై తమ జెండా పాతాలని అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీల అధిష్టానంలు భావిస్తుండడంతో దానికి తగ్గట్టుగా రాజకీయ పార్టీలు తమ పార్టీ అభ్యర్థుల విజయ అవకాశాల కోసం సర్వేలు నిర్వహిస్తున్నాయి. గత రెండు పర్యాయాలు హుజురాబాద్ మున్సిపాలిటీని గెలుచుకొని పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రవాలు చేపట్టిన గులాబీ పార్టీ ఎలాగైనా మూడవసారి కూడా హుజురాబాద్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి వ్యూహాలు రచిస్తున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా గత పాలకవర్గంలో టిఆర్ఎస్ 27, బిజెపి 3 బలం గా ఉంది. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తనదైన శైలిలో అభ్యర్థుల గెలుపు పై ఇప్పటికే సర్వేలు నిర్వహించారని ప్రచారం జరుగుతుంది. సర్వేలో ప్రజల ఆమోదం పొందిన వారికి మాత్రమే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తుంది. గత పాలకవర్గంలో ఉన్న కౌన్సిలర్లు ఎవరు విజయం సాధిస్తారు...? ప్రజల ఆమోదం పొందిన వారు ఎవరు ...? ఏ కౌన్సిలర్ పట్ల ప్రజలు అవిశ్వాసం వ్యక్తం చేస్తున్నారో..? తెలుసుకోవడానికి ఎమ్మెల్యే సర్వేలు చేసినట్లు కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. ఆ సర్వేల ప్రకారం ఓడిపోయే అవకాశాలున్న మాజీ కౌన్సిలర్లకు ఆయన తెలియజేసినట్లు, గెలుపు అవకాశాలను పెంచుకోకపోతే, ప్రజలతో మీ సంబంధాలు మెరుగుపరుచుకోకపోతే, మీ బదులు వేరే వారికి టిక్కెట్లు ఇవ్వడం జరుగుతుందనే వారికి ఆయన చెప్పినట్లుగా ప్రచారం జరుగుతుంది. అధికార పార్టీ కాంగ్రెస్ గత మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒక్కరు విజయం సాధించినప్పటికి, అప్పుడు ఉన్న పరిస్థితుల్లో అభివృద్ధి కోసం టిఆర్ఎస్ లో ఆమె చేరారు. ప్రస్తుతం టికెట్ల కేటాయింపు విషయంలో నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఇటీవల కౌన్సిలర్లుగా పోటీ



చేసే ఆసక్తి ఉన్న వారితో సమావేశం ఏర్పాటు చేసి గెలుపు గుర్రాలకు మాత్రమే టికెట్లు ఇస్తామని, మిగతా వారు వారికి సహకరించాలని సూచించినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ సైతం వివిధ రకాలుగా అర్హులైన అభ్యర్థుల కోసం సర్వేలు చేస్తున్నట్లు తెలిసింది. సర్వేలో గెలుపు అవకాశాలున్న వారికి మాత్రమే టికెట్లు వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. గత పాలకవర్గంలో బిజెపి 5గురు గెలిచినప్పటికి ఇద్దరూ గులాబీ కండువా కప్పుకున్నారు. మిగతా వారు మాత్రం బిజెపిలోనే కొనసాగారు. కేంద్ర మంత్రి, జిల్లా ఎంపి బండి సంజయ్ కుమార్ ఇటీవల హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కాషాయ జెండా ఎగిరేయడానికి అనుసరించాల్సిన వ్యూహాలను ముఖ్య నాయకులతో చర్చించారు. తప్పనిసరిగా రెండు మున్సిపాలిటీలు కైవసం గెలుపు గుర్రాలకై పార్టీల వెతుకులాట చేసుకోవడానికి అవసరమైన సర్వేలను ఆయన నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఒక్కొక్క వార్డుకు ఒక్కొక్క వ్యక్తిని ఇంచార్జీగా నిర్మించి వారి ద్వారా ప్రజల్లో ఆశావాహులైన అభ్యర్థుల పై సమాచారాన్ని సేకరిస్తున్నారు. పాత అభ్యర్థులకైనా, కొత్త అభ్యర్థులకైనా సర్వేల ఆధారంగా మాత్రమే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని, గెలుపు గుర్రాలు ఇతర పార్టీలో ఉంటే వారిని తమ పార్టీలో కలుపుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. బిజెపిలోని మరో బలమైన నాయకుడు, మాజీ మంత్రి రాజేందర్ తన అనుచరులు, అభిమానులు ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి చూపితే వారికి బండి సంజయ్ టికెట్లు ఇస్తారా... ఇవ్వరా అనే చర్చ ఈటల అభిమానులల్లో జరుగుతుంది. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో వివిధ పార్టీలు చేస్తున్న సర్వేల వ్యక్తులు పట్టణంలో తిరుగుతూ సర్వేలు నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల టికెట్లకు చుట్టూ సర్వేల రిపోర్టులపై ఉండడంతో ఆశావాహులు ప్రజలు సర్వేల రిపోర్టులపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# చైనా మాంజా కేసులో ప్రధాన సరఫరాదారు అరెస్ట్..

## - నిర్మల్ లో అరెస్ట్ చేసిన పోలీసులు

**సూర్య మెట్‌పల్లి:-**




పట్టణంలో నాలుగేళ్ల బాలుడు శ్రీహన్ మెడకు చైనా మాంజా చుట్టుకొని తీవ్రంగా గాయపడిన ఘటనలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ఇప్పటికే స్థానిక విక్రేత షేక్ సిద్ధిక్ హుస్సేన్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతని సమాచారం మేరకు ఈ ప్రమాదానికి కారకమైన నిషేధిత మాంజాను సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడిని మెట్‌పల్లి పోలీసులు నిర్మల్ లోఅరెస్ట్ చేశారు.

**- నిర్మల్‌లో పోలీసుల మెరుపు దాడి:**

స్థానిక విక్రేత సిద్ధిక్ హుస్సేన్ విచారణలో భాగంగా, తాను గత కొంతకాలంగా నిర్మల్ పట్టణానికి చెందిన ఎం.డి. ఫిరోజ్ ఖాన్ అనే వ్యక్తి వద్ద నుండి ఈ నిషేధిత చైనా మాంజాను కొనుగోలు చేస్తున్నట్లు తెలపడంతో. ఎస్సై పి. కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఆదివారం నిర్మల్ పట్టణంలో మెరుపు దాడి నిర్వహించారు. ప్రధాన సరఫరాదారు ఫిరోజ్ ఖాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నిల్వ ఉంచిన భారీ మొత్తంలో నిషేధిత చైనా మాంజా రీళ్లను స్వాధీనం చేసుకున్నారు. లాభాపేక్షతో నిబంధనలకు విరుద్ధంగా ప్రాణాంతకమైన మాంజాలను విక్రయిస్తున్నందుకు అతనిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

**- మాంజ సరఫరా చేస్తే చర్యలు...**

ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. "కేవలం కొద్దిపాటి లాభం కోసం అమాయక ప్రజల, పక్షుల ప్రాణాలతో చెలగాటం ఆడే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని. చైనా మాంజా విక్రయించే వారే కాకుండా, వాటిని సరఫరా చేసే మూలాల వరకు వెళ్లి కఠిన చర్యలు తీసుకుంటామని. ప్రజలు పండుగను సురక్షితంగా జరుపుకోవాలని, నిషేధిత వస్తువులకు దూరంగా ఉండాలి" అని విజ్ఞప్తి చేశారు.

## సంక్రాంతి సెలవుల్లో దొంగతనాలు,

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ - కరీంనగర్ పట్టణ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి సొంత ఊర్లకు వెళ్లే సందర్భాలు ఎక్కువగా ఉన్నందున దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ప్రజలను కోరారు. ఊరెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడం, ఇరుగుపొరుగు వారి సహకారం తీసుకోవడం, ఇంట్లో బంగారం, నగదు ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచడం, సోషల్ మీడియాలో ప్రయాణ వివరాలు పోస్ట్ చేయకుండా ఉండటం, ఇంట్లో లైట్లు వేసి ఉంచడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పండుగ ఆఫర్ల పేరుతో వచ్చే నకిలీ లింకులు, సందేశాలను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 జాతీయ హెల్ప్‌లైన్‌కు లేదా 112, 100 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, ఆన్‌లైన్ ఫిర్యాదులకు www.cyber crime.gov.in వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాలను నియంత్రించడం సులభమవుతుందని పేర్కొంటూ, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని కరీంనగర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# ఆటో డ్రైవర్ అందరివాడు. అండగా బిఆర్ఎస్ పార్టీ.

**- మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్.**

**సూర్య,ఇల్లంతకుంట.**

ఆటో డ్రైవర్ అందరివాడని, వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా వుందని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. ఆదివారంమండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ఆటో డ్రైవర్లకు ప్రమాద భీమా, ఆరోగ్య భీమా కార్డుల పంపిణి కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీఎమ్మెల్యే డా.రసమయిబాలకిషన్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ దొంగ మాటలు చెప్పి, 6గారంటీలు 420హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, మరీ ముఖ్యంగా ఆటో కార్మికుల్ని తీవ్రంగా మోసం చేస్తూ, వారిని ఆత్మహత్యలు చేసుకునే విదంగా చేస్తుందన్నారు.తను చదువుకునే రోజుల్లో నుండి



ఆటో డ్రైవర్ కష్టాలు తెలుసనీ వాళ్ళు ప్రజలను గమ్య స్థానాలకు చేర్చడానికి పని చేస్తారని, ఉద్యమ సమయంలో ఒక పిలుపు తో ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు నడపకుండా ఉద్యమానికి సహకరించారని గుర్తు చేశారు. ఎన్నికల హామీల్లో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున ఇస్తామని ,అదే విదంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 24నెలలు గడిచిన హామీ నిలబెట్టుకోలేదన్నారు.ఇప్పటికి రాష్ట్రంలో 164మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్న కనీసం వాళ్ళ కుటుంబాలకు ఇప్పటివరకు ఎక్స్ గ్రేషియా అందజేయలేదన్నారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆటోడ్రైవర్ సోదరులు ఎవరు కూడా ఆత్మహత్య చేసుకోవద్దని మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ, స్థానిక నాయకత్వం ఉంటుందని పిలుపునిచ్చారు.ఆటో డ్రైవర్ సోదరుల బాధలు తెలిసిన మనసున్న నాయకుడు కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రూ.5లక్షల ప్రమాద భీమా కార్డులు, 5లక్షల హెల్త్ భీమా కార్డులు అందజేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ సమావేశంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధశీ వేణు,ఆటో యూనియన్ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మండల ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి అధిక సంఖ్యలో హాజరైన ఆడపడుచులు

**సూర్య మేడిపల్లి /భీమారం**



- సంక్రాంతి పండుగ సందర్భంగా మేడిపల్లి భీమారం రెండు మండలాల ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక పిఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ముగ్గుల పోటీకి రెండు మండలాల నుండి అధిక సంఖ్యలో ఆడపడుచులు ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గులు వేసిన ఆడపడుచులు అందరికీ కన్సోలేషన్ బహుమతులుప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ప్రత్యేక బహుమతులలో మొదటి బహుమతి ఆశాడపు స్రవంతి, రెండవ బహుమతి గుండేటి రవళి, మూడవ బహుమతి జుంబర్తి ప్రసన్న లు గెలుపొందగా విజేతనకు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి దంపతులు ఆకర్షణీయమైన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో కి సంక్రమణ జరగడంతో మకర సంక్రాంతిగా పండుగను జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్, ప్రెస్ క్లబ్ సభ్యులు, మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాసు, భీమారం ఎంపీడీవో నీరజ, ముఖ్య అతిథులు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం మండల ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మండల సర్పంచుల ఫోరం ప్రెసిడెంట్ గుగ్గిళ్ళ రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, రెండు మండలాల ఆడపడుచులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే విద్యుత్ ప్రజాబాట

**- మంథని ఏడీఈ వంగల వెంకటరమణ**

**సూర్య, సెంటినరీకాలనీ**

సమస్యల పరిష్కారానికే విద్యుత్ ప్రజాబాట నిర్వహించడం జరుగుతుందని మంథని ఏడీఈ వంగల వెంకటరమణ అన్నారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు సర్పంచ్ చిందం మహేష్ తో కలిసి ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఐరన్ కరెంట్ పోల్, ఇరిగిన కరెంటు స్తంభాలు, న్యూ కరెంట్ పోల్లు, తక్కువ వోల్టేజ్ సమస్యలు, తరచూ జరిగే విద్యుత్ అంతరాయాలపై అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే నమోదు చేసుకొని, త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి, సీనియర్ లైన్ మెన్, లైన్ మెన్, కరెంట్ సిబ్బంది, వార్డ్ మెంబర్, గ్రామ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.




## మాంజాపై ఉక్కుపాదం

**సూర్య చందుర్తి**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గాలిపటాల ఎగరేత పేరుతో నిషేధిత చైనా మాంజా నైలాన్ దారంతో తయారైన మంజా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ..సంక్రాంతి పండుగను ప్రజలు శాంతియుతంగా, ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే చైనా మాంజా వాడకం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులకు గొంతు కోత గాయాలు, చిన్నారులకు ప్రాణాపాయం, పక్షులు తీవ్రంగా గాయపడటం లేదా మృతి చెందడం వంటి ఘటనలు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చైనా మాంజాపై పూర్తి నిషేధం విధించిందని గుర్తు చేశారు. నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ చేసినా, రవాణా చేసినా, వినియోగించినా సంబంధిత వ్యక్తులపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై జే. రమేష్ స్పష్టం చేశారు. ప్రజల ప్రాణభద్రతే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని ఆయన హెచ్చరించారు. పండుగ వేళ తల్లిదండ్రులు తమ పిల్లలను సురక్షితమైన కాటన్ మాంజా మాత్రమే వినియోగించాలని ఎస్పై సూచించారు. యువత కూడా చైనా మాంజా గురించి తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను అరికట్టగలమని ఎస్సై రమేష్ తెలిపారు.

## కంఫర్ట్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు.

**సూర్య, సెంటినరీకాలనీ**




కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీ , పతంగుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ వినయ్ కుమార్- సౌమ్య హాజరై మాట్లాడారు. ఈ సంక్రాంతి లో సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశి లోనికి ప్రవేశించి, అదే విధంగా అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి పండుగ సూర్య గమనం ఆధారంగా జరుపుకుంటామని, ఈ పండుగ సమయంలో రైతు పంట చేతికి వస్తుందన్నారు. సంక్రాంతి పండుగ అనగానే మనకు గుర్తుకు వచ్చేది మనకు పల్లె వాతావరణం, పాడి పంటలు భోగి మంటలు పిండి వంటలు, ముగ్గుల పోటీలు, కోడి పందేలు అని సందేశం ఇచ్చారు. పిల్లలు ,ఉపాధ్యాయుల చక్కని ముగ్గులు వేశారు . పిల్లలు సంప్రదాయ దుస్తులతో నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమార్, రవీందర్, పర్వీన్, వహీదా, మౌనిక,సంధ్య,జ్యోత్స్న, లక్ష్మి, శిరీష, విజయలక్ష్మి, రవళి, స్పందన, షాహనాజ్,చంద్రలేఖ, శరణ్య, మౌనిక, పిల్లలు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 లో అలరించిన బొమ్మల కొలువు

**సూర్య, సెంటినరీకాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని 8వ కాలనీలో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు నిర్వహించారు. స్థానిక ఎన్. సి. ఒ. ఎ. క్లబ్ లో నిర్వహించిన బొమ్మల కొలువుకు ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు బండి వనజావెంకటయ్య అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) సతీమణి కొప్పుల విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు, డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య, సెంటినరీకాలనీ**




రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి హాజరై మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో అలరించి, పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గులు వేశారు. అదే విధంగా సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత లో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకు భోగి పళ్ళ స్నానం చేయించారు. దీనిలో భాగంగా విద్యార్థుల మాతృమూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు వంద మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి రూ.1,116.00, ద్వితీయ బహుమతి రూ.516/-, తృతీయ బహుమతి రూ.316/- లతో పాటు ఐదు కన్సోలేషన్ బహుమతులు రూ.116/- లు లను ముఖ్య అతిథులుగా విచ్చేసిన కలవచర్ల సర్పంచ్ రేండ్ల శారద - కుమార స్వామి చే బహుమతి ప్రధానం చేయించారు. పాఠశాల నుంచి జిల్లా స్థాయి అబాకస్ ఢ వేదిక్ మ్యాథ్స్ లో రాణించిన మొదటి మరియు రెండవ స్థానం సాధించిన విద్యార్థులను వేదిక పై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బతుకు దెరువు కు కానరాని దేశానికి వెళ్ళి కానరాని లోకాలకు..

**.సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి కీ చెందిన మేకల ప్రవీణ్ ఉన్న ఊరిలో ఉపాధి లేక అప్పులు ఎక్కువ అయి బతుకు దెరువు కోసం కాన రాని దేశం పోయి యూరప్ కంట్రీ అయిన అర్మేనియా దేశం వెళ్ళి అక్కడ రోడ్డు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. వివరాల లోకి వెళితే బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన మేకల ప్రవీణ్ ఉన్న ఊరిలో ఉపాధి లేక పది లక్షల వరకు అప్పులు కాగా ఉపాధి నిమిత్తం తొమ్మిది నెలల క్రితం యూరప్ కంట్రీ అయిన అర్మేనియా దేశం లో పని చేస్తున్నాడు.ఈ క్రమం లో శుక్రవారం రోడ్డు పక్కన ఉండగా వాహనం వచ్చి ప్రవీణ్ ను ఢీకొట్టడం తో గమనించిన స్థానికులు ఆసుపత్రి లో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందగా అక్కడి వారు ప్రవీణ్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించగా కుటుంబ సబ్యులు బోరున విలపిస్తున్నారు.మృతునికి అమ్మ నాన్న తో పాటు భార్య కవిత,ఒక కూతురు శ్రావణి 14,కొడుకు లు సంజయ్ 10 ,అభినయ్ 5 లు ఉన్నట్లు కుటుంబ సబ్యులు తెలిపారు.మృత దేహాన్ని స్వగ్రామానికి త్వరగా రప్పించే ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ లు చొరవ తీసుకోవాలని కోరారు.

## నూతనంగా గెలిచిన శాలివాహన సభ్యులకు సన్మానం

**సూర్య, ముస్తాబాద్ 02**



ముస్తాబాద్ శాలివాహన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చిలవేరి స్వామి చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాలలో నూతన వార్డు మెంబర్లు గా గెలుపొందిన శాలివాహన సోదరులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహన వర్గానికి చెందిన సోదరులు స్థానిక ఎన్నికలలో గెలుపొందడం చాలా సంతోషకరమైన విషయమని, వారు ఎల్లవేళలా శాలివాహన సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కమిటీ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన శాలివాహన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు చేపట్టాలని ఎస్ఎల్ఎన్ రెసిడెన్సీ, శ్రీ లక్ష్మి గణేష్ అపార్ట్ మెంట్, వెంకన్న రెసిడెన్సీ, బిఎస్ రెసిడెన్సీ, లక్ష్మి నిలయం, ఎస్ఎల్ఎన్ ఎంక్లేవ్స్ తదితర కాలనీ వాసులు సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ రోడ్డు వైపు రిజిస్ట్రేషన్ కార్యాలయం కూడలిలో ప్రో.జయశంకర్ విగ్రహం వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అనేక మంది ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు సైతం కోల్పోయారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇదే కూడలి వద్ద నర్సింగ్ కళాశాల, గణేష్ మందిరం, జిల్లా కార్యాలయాల



సముదాయానికి వెళ్లే దారి, ఫంక్షన్ హాల్, అపార్ట్ మెంట్లు ఉన్నాయని, ఈ నేపథ్యంతో వాహనాల రద్దీతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు మధ్యలో చెట్లు పెరిగి దూరం నుండి వచ్చే వాహనాలు కనిపించక రోడ్డు దాటుతున్న క్రమంలో అనేక మంది రోడ్డు ప్రమాదాల భారిన పడ్డారని వినతి పత్రంలో తెలిపారు. ఆర్టిసి బస్ డిపో చౌరస్తా నుండి జయశంకర్ విగ్రహం చౌరస్తా వరకు ఎడమ వైపు వ్యాపారులు తమ దుకాణాల బోర్డులను రోడ్డు కనిపించకుండా ముందుకు వచ్చి పెట్టడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమన్నారు. కావున ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నమనేని సంతోష్ రావు, కొక్కుల రమేష్ ,సంధి శ్రీనివాస్ రెడ్డి, తాటిపర్తి తిరుపతిరెడ్డి, ఆకుల సత్యనారాయణ, వంగల రామకృష్ణ, పోచంపల్లి కొమురయ్య, నాగన్న గారి మహేశ్వర్ రెడ్డి, నడిపల్లి అంజిత్ రావు ,కుందారపు రాజేందర్ ,మిడిదొడ్డి సతీష్, బక్కశెట్టి జగన్ ,కనపర్తి భూమేష్, అడ్వకేట్లు గణేష్ నగర్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



26 వ డివిజన్ ఆదర్శనగర్ లో 20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇరుకు రోడ్లు ఉన్న చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని దీని వల్ల రోడ్లు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని ఉందని ఒక్కొక్కటి గా అన్ని రోడ్లు డ్రైనేజీలను మెరుగు పరచుకుంటూ ముందుకు వెళ్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు అంజన్ కుమార్,మాజీ కార్పోరేటర్ ఆర్ష మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,గీసా శ్రీనివాస్,మన్నె పద్మారావు,కొందటి లక్ష్మినారాయణ, మన్నె పద్మావతి,గీసా కాంతమ్మ,దినేష్,సిగిరి రవి,కుంభం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## రాయికల్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి.

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న నేపద్యంలో కార్యకర్తలంతా ఎన్నికలకు సిద్ధం కావాలని జగిత్యాల ఎమ్మెల్యే అన్నారు. రాయికల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ లో మెజారిటీ స్థానాలు గెలుచుకునేలా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు,నాయకులు పనిచేయాలని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం నిర్వహించాలి అన్నారు. ఈ సమావేశం లో మండల నాయకులు మోర హన్మాండ్లు, రమాదేవి,మల్లారెడ్డి,కాంతారావు,రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## నేడు కమాన్ పూర్ మండలంలో వివేకానంద జయంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించబడనని విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, సొసైటీ అధ్యక్షులు మల్లారపు అరుణ్ కుమార్ తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, కావున కమాన్ పూర్ మండల యువతి యువకులు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అతి, పిన్న వయస్సులో దేశం కోసం, అహర్నిశలు పరితపించి, యువతి, యువకులకు మార్గదర్శిగా నిలిచిన మహోన్నత శిఖరం స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

**సూర్య కోరుట్ల టౌన్**



రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరేయాలని,ఇందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని వాసవి కల్యాణ భవనంలో మున్సిపల్ ఎన్నికల సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బీజేపీ సొంతం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోబోతున్నామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలో బీజేపీ ఓటు బ్యాంకు పెరగడం శుభ పరిణామం అన్నారు. గతంలో జరిగిన పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికల్లో పెరిగిన బీజేపీ ఓటు బ్యాంకు ప్రస్తుత ఎన్నికల్లో కలిసి వచ్చే అంశమని పేర్కొన్నారు. వార్డుల్లో పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థిని గెలిపించుకోవడానికి సాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు,కార్యకర్త కలిసికట్టుగా కృషి చేస్తే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వద్దేపల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీ నారాయణ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్,చెట్లపెల్లి సాగర్ అన్ని వార్డుల బీజేపీ అభ్యర్థులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతే లక్ష్యం

**- వీణవంక పోలీసుల అవగాహన కార్యక్రమం**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో వీణవంక పోలీస్ అధికారి ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ ఉండటం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ ద్వారా ఆర్థిక నష్టం తగ్గుతుందని, బాధిత కుటుంబానికి భద్రత కలుగుతుందని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలని,ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డు ప్రమాదాల్లో తమ ఆత్మీయులను కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఎలాంటి సడలింపు ఉండదని, పట్టుబడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు.

## బస్ షెల్టర్ల వద్ద అగుతున్న బస్సులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో నిర్మించిన బస్ షెల్టర్ల వద్ద బస్సులు ఆగుతున్నాయి. సింగరేణి యాజమాన్యం మంథని-పెద్దపల్లి రహదారిలో రెండు వైపులా బస్సు షెల్టర్ లు నిర్మించింది. నవంబర్ 10వ తేదీన సెంటినరీ కాలనీలో 'టైమ్ పాస్ట బస్ షెల్టర్లు... బస్సులు అగని చోట బస్ షెల్టర్ ల నిర్మాణం...ఆర్టీసీ అధికారులు చూడరు... సింగరేణి పట్టించు కొదు... అనే సూర్య కథనం ప్రచురించడం జరిగింది. దీనికి సంబంధించిన ఆర్టీసీ అధికారులు ఈ ప్రాంతంలో బస్సులను అపుతున్నారు.

## అలిశెట్టి అక్షరాలు సమాజ హితాన్ని కోరాయి

**- సినీ కథ రచయిత పెద్దింటి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అలిశెట్టి రచనలు కణికలు లాంటివి, ఆయన సాహిత్యం సమాజ హితాన్నికోరాయి, యువతరానికి అలిశెట్టి సాహిత్యం ఆదర్శంగా నిలిచిందని సినీ కథ రచయిత అలిశెట్టి జీవిత సాఫల్య పురస్కార గ్రహీత పెద్దింటి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి కార్యక్రమం స్థానిక శివసాయి రెసిడెన్సీ లో నిర్వహించారు. అలిశెట్టి చిత్ర పటానికి డి సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య, తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పూల మాలలు వేసి రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగా నివాళులర్పించారు. అలిశెట్టి సాహిత్య అవార్డ్స్ ను ఉరిమల్ల సునంద, లక్కరాజు శ్రీలక్ష్మి, మేరుగు అనూరాధ, మాదురి అనిత, కోరుకంటి కిరణ్మయి, మద్దెల ప్రభాకర్, నవీన్ లకు డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య, తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కవుల కవయిత్రుల అలిశెట్టి కవితగానం అలరించింది. ప్రముఖ కథ రచయిత కె.వి. నరేందర్, కవయిత్రి అయిత అనిత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బోయినపల్లి ఆనందరావు, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ చిందం సునీత, వంగ గీతారెడ్డి, టి.వి. సూర్యం, గెటప్ శ్రీనువాస్, రాజా రామ్ మోహన్ రెడ్డి, ములస్తం లావణ్య, గంగం జల, రాధ, రమాదేవి, రఘు వర్మ, రుద్ర మాణిక్యం, సింగం పద్మ పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణానికి 65.07 కోట్ల నిధులు మంజూరు

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల**



కోరుట్ల నియోజకవర్గశీలోని వెంకటాపూర్ నుండి మాదాపూర్ వెళ్లే 5.30 కిలోమీటర్ల రోడ్డు కోసం 4 కోట్ల 65 లక్షలు, వర్షకొండ నుండి ములారాంపూర్ వెళ్లే 4.86 కిలో మీటర్ల రోడ్డు కోసం 4 కోట్ల 27 లక్షలు, మోహన్ రావు పేట నుండి మాదాపూర్ వెళ్లే 8.10 కిలోమీటర్ల 7 కోట్ల 11 లక్షల రూపాయలు కోరుట్ల నుండి మల్లాపూర్ వెళ్లే 15.80 కిలోమీటర్ల రోడ్డు కోసం 18 కోట్ల 30 లక్షల రూపాయలు కోరుట్ల నుండి రాయికల్ వెళ్లే 14.10 కిలోమీటర్ల రోడ్డు కోసం 16 కోట్ల 33 లక్షలు కోరుట్ల నుండి వేములవాడ వెళ్లే 4.5 కిలోమీటర్ల రోడ్డు కోసం 14 కోట్ల 41 లక్షల రూపాయల మంజూరు అయ్యాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ నిధుల మంజూరికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా గంగ స్వామి

**సూర్య మల్యాల**



అంబేద్కర్ సంఘం మండల యువజన నూతన కార్యవర్గం ఆదివారం నిర్వహించారు అంబేద్కర్ యువజన మండలఅధ్యక్షుడుగా గంగ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గౌరవ అధ్యక్షులుగా నక్క రాజయ్య ఉపాధ్యక్షులుగా నక్క సతీష్ వంశీవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా ముద్దమల్ల స్వామి సంయుక్తి కార్యదర్శిలు గాఆకుల బాబయ్య కాంపెల్లి శేఖర్ కోశాధికారి వెంకటస్వామి సలహాదారులు శనిగరపు తిరుపతి ముద్దమల్ల గుడిసే రవి అడ్వైజర్ గా బొల్లి కిషన్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

## - హరిదాస్ వేశాధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం ప్రవేట్ పాఠశాలలో ముంద స్తు సంబరాలు శనివారం ఘనంగా జరుపుకు న్నారు.మండలలోని స్థానిక వివేకానంద, మధుర నగర్ ఎక్స్ రోడ్డు లోని సురభి కాన్వెంట్, విన్నర్ ఎడ్జి, లక్ష్మి దేవిపల్లి లోని నరేంద్ర విద్యాలయం, గర్శకుర్తి లోని సరస్వతి విద్యాలయం, గట్టుభూత్కూర్ లోని శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాల లోని విద్యార్థినీలు ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రాంగణం పూల రంగవల్లులతో, గాలిపటాలతో, చెరకు కట్టలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థినీలు సంప్రదాయ



వస్త్రాలు ధరించి, భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను వివరించే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో గొబ్బెమ్మలను పెట్టి ఉపాధ్యాయుని బృందం స్వయంగా తీపి పదార్థాలు తయారు చేసి విద్యార్థులకు అందజేశారు. మాట్లాడుతూ సంక్రాంతి వ్యవసాయ పండుగగా రైతుల కష్టఫలితానికి ప్రతీకగా నిలుస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తూ కుటుంబ సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. ఇటువంటి సంస్కృతీ కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాల పట్ల గౌరవం, అవగాహన పెంపొందిస్తాయని వారు తెలిపారు. ఇటువంటి సంస్కృతీ కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాల పట్ల గౌరవం, అవగాహన పెంపొందిస్తాయని వారు తెలిపారు. విద్యార్థులు భారతీయ పండుగల వెనుక ఉన్న శాస్త్రీయ, సాంస్కృతిక విలువలను తెలుసుకొని, వాటిని కాపాడే బాధ్యత తీసుకోవాలని ఆయన



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపాఠశాలల యాజమాన్యం పి. లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి, చ్. వీరేశం, వీర నర్సయ్య, గుజ్జుల గోపాల్ రెడ్డి, గంగాధర రాజేశం, మిట్టపెల్లి రాజశేఖర్, జి. నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల యాజమాన్యం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ వేళా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్ఐ ఆవుల తిరుపతి

**సూర్య, వీణవంక**




సంక్రాంతి పండగ సెలవుల కారణంగా చిన్న పిల్లలు రోడ్డుల పై ఆడుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఈ నేపథ్యంలో వాహనదారులు, ముఖ్యంగా ఇసుక లారీ డ్రైవర్లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని వీణవంక మండల పోలీస్ అధికారి ఆవుల తిరుపతి హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ లారీ డ్రైవర్లు రోడ్లపై వెళ్లేటప్పుడు నెమ్మదిగా వాహనాలు నడపాలని, పిల్లలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పండగ వాతావరణంలో ఎలాంటి విషాద ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పిల్లల తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. చిన్నపిల్లలను రోడ్డు మీదకు రాకుండా చూడాలని, అవసరమైతే పెద్దల పర్యవేక్షణలోనే బయటికి పంపాలని సూచించారు. అలాగే సంక్రాంతి పండగకు బంధువుల ఇళ్లకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే మహిళలు బంగారు ఆభరణాలను తమతో తీసుకెళ్లాలని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనాలకు అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇంటి తాళాలు, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పండగను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, ప్రజలు గుర్తుంచుకోవాలని వీణవంక మండల పోలీస్ అధికారి తెలిపారు.

## కోరుట్ల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేసే దిశగా కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు సూచనతో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యం లో ఆదివారం కోరుట్ల పట్టణ కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ కోసం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో కలిసి 33 వార్డులు కలిపి సుమారు 200 దరఖాస్తులను స్వీకరించామని జువ్వాడి కృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎవరికి టికెట్ వచ్చిన సమన్వయంతో ఏకతాటిపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కూడా రాబోయే రోజుల్లో తప్పకుండా ఏదో ఒక అవకాశం కల్పిస్తామని సూచించారు. జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ గా దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీపిటీఎల్ఏ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...!

**సూర్య జమ్మికుంట**




తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు రహమాన్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంట లోని స్థానిక ఆదిత్య వెంచర్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ పోటీల్లో జమ్మికుంట లోని అన్ని విద్యాసంస్థల నుండి మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రధానంగా 30 టీములు పాల్గొనగా అందులో నుండి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల వారు గెల్చుకొనగా, ద్వితీయ బహుమతి విద్యోదయ పాఠశాల, తృతీయ బహుమతి ఎస్వి స్కూల్ ఉపాధ్యాయులు గెలుపొందారు. వీరికి ట్రస్మా ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు చేతుల మీదుగా ప్రథమ బహుమతి 5000 నగదు, ద్వితీయ బహుమతి 3000 నగదు, తృతీయ బహుమతి 2000 నగదు విజేతలకు అందజేశారు, ఈ కార్యక్రమంలో విద్యోదయ స్కూల్ చైర్మన్ యేభూషి కౌశిక్, కాకతీయ ప్రిన్సిపాల్ వరాల శ్రీనివాస్, కార్తికేయ ఐటిఐ చైర్మన్ శరత్, టి పి టి ఎల్ ఎ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు వడ్డే ఓబన్న జయంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. భారత స్వాతంత్ర సమర చరిత్రలో ఎంతో మంది బహుజన వీరులు సమరయోధులు ఉన్నారు కానీ వారి చరిత్రను ఎవరు బయటకు తీయడం లేదని, శ్రామికులు సంచార జాతులు అణగారిన వర్గాల వారు చరిత్రలో కనుమరుగు కాబడ్డారన్నారు. 19వ శతాబ్దం కాలంలో ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలో జన్మించారు 1846, 1847వ సంవత్సరంలో ఉయ్యాలవారి నరసింహారెడ్డి తో కలిసి సాయుధ పోరాటంలో సైన్య అధ్యక్షుడుగా పాత్ర పోషించారన్నారు. 1846లో భూమిశిస్తు కట్టించడం, ఇనాము, భూములు లాక్కోవడం, భారీ సిస్తూ విధించడం, గ్రామ రక్షకుల జీతాలు ఆపివేయడం వంటి అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ దట్టమైన నల్లమల్ల అడవుల్లో బ్రిటిష్ సైన్యాన్ని ఊచ కోత కోసి ఉరుకులు పెట్టిన ధైర్యవంతుడు ఓబన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంకూరు పోచం, మెట్టు కిష్టయ్య, కంది మహేష్, బొంతల సాయిమల్లు, సారంగపాణి, కన్నూరి ఓదెలు, కన్నూరి భద్రయ్య, ఆసం స్వామి, ఊదురుకోట సంపత్, ఆసం సతీష్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### - ఉదారతను చాటుకున్న గ్రామీణ వైద్యులు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామానికి చెందిన అర్.ఎం.పి వైద్యుడు తిరునగరి వేణుగోపాల్ సతీమణి వైష్ణవి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్నీ జిల్లా అధికార ప్రతినిధి పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. అనంతరం వైష్ణవి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమన్న మాట్లాడుతూ వేణుగోపాల్ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించి ఆయురారోగ్యాలు కల్పించాలని కోరారు. అనంతరం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన వైద్యులు రూ 40 వేల ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమములో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మండల జయమూర్తి, వేముల అశోక్, సలీంపాషా పంజాల తిరుపతి, ధీటి భీమన్న, కొడం శంకర్, నాగేశ్వర్ రావు షిండే, ఆశం రాజేందర్, హరి, శీను, చిరంజీవి, దామోదర్, తుక్కరావు, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ పాఠశాల 2003-2004 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత చిన్ననాటి మిత్రులందరూ ఒకే వేదికపైకి చేరడంతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల్లో, వివిధ వృత్తుల్లో స్థిరపడిన మిత్రులందరూ ఇక్కడ కలుసుకొని, తమ పాఠశాల రోజుల్లోని అల్లరి పనులు, ఆడుకున్న ఆటలు, చదువుకున్న రోజుల నాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. "స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం" అంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆనందబాష్పాలు రాల్చారు. గురువులకు పాదాభివందనం: తాము ఈ స్థాయిలో ఉండటానికి కారణమైన తమ గురువులను (ఉపాధ్యాయులను) ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. గురువులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మర్చిపోకూడదని, మిత్రులందరూ ఇలాగే తరచూ కలుసుకోవాలని, కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నిలవాలని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో2003-04 పూర్వ విద్యార్థులు, వారి తోటి చిన్న నాటి క్లాస్ మెట్స్ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కలవచర్ల గ్రామంలో సిసి కెమెరాలు పునరుద్ధీకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో నాలుగు సంవత్సరాలు నిద్రావస్తలో ఉన్న సి సి కెమెరాలను నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఆదివారం పునరుద్ధీకరణ పనులను ప్రారంభించారు. నాలుగు సంవత్సరాలుగా నిద్రావస్థలో ఉన్న సిసి కెమెరాలను అధికారులు పట్టించుకోకపోవడం వల్ల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చొరవ తీసుకొని సిసి కెమెరాల పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ని గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యురాలు మల్యాల పద్మ, బూస కనకయ్య, బూస అజయ్, బూడిద సంపత్, కొలిపాక చంద్రయ్య, ప్రజలు పాల్గొన్నారు.

# చిలుక వాగు ప్రక్షాళన పనులు షురూ

**-మాట ఇచ్చిన మడమ తిప్పను -నన్ను ఎవరు అడగలేదు నా పది ఏళ్ళ ఆలోచన**

**-చిలుకవాగు సుందరికరణ నా కల -నన్ను ఆశీర్వధించిన ప్రజల కోసం దేనికైనా సిద్ధమే**

**-గౌరవ ఎమ్మెల్యే సహకారంతో త్వరలో చిలుకవాగు సుందరికరణ, మోడల్ బస్ స్టాండ్ మంజూరు- సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి**

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలోని చిలుక వాగు గత కొంతకాలంగా మురికితో నిండిపోయి, దుర్వాసనతో ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. వర్షాకాలంలో వరదనీరు ప్రవహించి, మిగతా కాలంలో మురుగు కాలువగా మారిన ఈ వాగు, స్థానికులకు ఆరోగ్యానికి ముప్పుగా మారింది. ఈ పరిస్థితిని మార్చేందుకు సర్పంచ్ ఎన్నికల్లో మాట ఇచ్చినట్టే చిలుకవాగు ప్రక్షాళన పనులు వేగంగా మొదలెట్టారు గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి. ఆయన ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో చిలుక వాగు ప్రక్షాళన మొదలుకగా. వాగులో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు శ్రమదానం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళా సంఘాలు, పాఠశాల విద్యార్థులు చురుకుగా పాల్గొంటున్నారు.



సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ "చిలుక వాగు ప్రక్షాళన దాదాపు పదేళ్ల నుండి అనుకుంటున్నా కొడిమ్యాల ప్రజలు ఆశీర్వదించడం తో అది సాకారం చేస్కుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు .ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో మరిన్ని నిధులు సమాకుర్చుకొని ఊరికి ఒక కల తెచ్చే విధంగా తయారు చేస్తానని మాటిస్తున్నాను అన్నారు. ముందు ముందు చిలుకవాగును శు భ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నాం,అని తెలిపారు.సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి అన్నట్లే ఈ మధ్య చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కూడా ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించారు. వాగు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వాగు పరిసరాల్లో వాకింగ్ ట్రాక్, లైటింగ్, పచ్చదనం వంటి సౌకర్యాలు కల్పించాలన్నది ఆయన అభిప్రాయం. ఈ శు భ్రత కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు దోహదపడటమే కాకుండా, గ్రామ అభివృద్ధికి మార్గం చూపుతోంది. ప్రజల చైతన్యం, నాయకత్వం కలిసివస్తే మార్పు సాధ్యమవుతుందన్న సందేశాన్ని చిలుక వాగు మార్పు స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య గౌడ్,వార్డు సభ్యులు రమేష్,నాయకులు లింగాల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో అభివృద్ధి నిరోధకులు..

**- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు. - ప్రజల మద్దతు ఉన్నంత కాలం జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తా.**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

అసత్య ప్రచారాలు చేసే వారి పట్ల అప్రమత్తం గా ఉండాలనీ జగిత్యాల పట్టణంలో అభివృద్ధి నిరోధకులు ఒక కూటమిగా ఏర్పడి సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణ 11, 25, 26 వార్డులకు సంబంధించి జగిత్యాల పట్టణ ఎల్ ఎల్ గార్డెన్ నుండి ధన్వంతరి ఆలయం వరకు యుడిఎఫ్ఐడిసి ఫేస్ త్రి లో ఒక కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధి



కి నిరంతరం కృషి చేస్తానని, కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఉందన్నారు.ప్రజల మద్దతు ఉన్నంత కాలం జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ ల దగ్గర నిర్మాణాలు చేపట్టారాదనీ,అలాంటి నిర్మాణాలకు తన మద్దతు ఉండదన్నారు. చట్ట వ్యతిరేక అనుమతులు ఇచ్చిన కమిషనర్ లు మున్సిపల్ అధికారి జైలుకు వెళ్లిన ఘటనలు ఉన్నాయనీ ఇక్కడ అటువంటి జరగకుండా ముందస్తు జాగ్రత్తలతో పనిచేయాలని హెచ్చరించారు. భూమి ప్లాట్ యజమానులు డ్రైనేజీ కి స్థలం విడిచి ప్లాట్ లు పెట్టాలనీ సూచించారు. ముఖ్యమంత్రి , జిల్లా మంత్రి సహకారం తో జగిత్యాల అభివృద్ధి కి అత్యధిక నిధులు తీసుకువస్తానని, కాంగ్రెస్ పార్టీ, తాను బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థులకు ప్రజల మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ లు ఆరుముల్ల నర్సమ్మ , షకీల్,కప్పల శ్రీకాంత్,పిట్ట ధర్మరాజు, నాయకులు అరుముల్ల పవన్, చిక్కుల భూమయ్య, వార్డు, పట్టణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని దసరా నాయక్ తాండ వెళ్లే కు వెళ్లేదారిలో గల ఒర్రె కు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించేందుకు 2



కోట్ల 50 లక్షలు నిధులు మంజూరు కాగా ఆదివారం తండావాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం రాగానే ప్రతి సంవత్సరం ఒర్రె దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడే వారమని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్ సహకారంతో 2 కోట్ల 50 లక్షలు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కావడం చాలా సంతోషం అన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రులకు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ మాడిశెట్టి, అభిలాష్ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు ఎర్రం గంగా నర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వాటి సభ్యులు పూదరి మహిపాల్, ఎర్రం అరవింద్, లావూడ్య సత్య సత్తయ్య, కొమిరె శంకర్, శీలం మీనయ్య, తర్రె లింగం, దవాల రవి, పుట్కపు మహిపాల్ రెడ్డి, పున్నూరు శ్రీనివాస్, గంధం మనోజ్ పడాల శ్రీనివాస్, ఆర్మూర్ నర్సయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్

**సూర్య వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామా నికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు వంతడుపుల సంపత్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు.



ఆదివారం విషయం తెలుసుకున్న నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ జడల రమేష్ అతని కుటుంబానికి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేస్తూ ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సంపత్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు నాయకులు తెలిపారు.

## సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడి గా కుస లక్ష్మణ్

**సూర్య వెల్గటూర్**



వెల్గటూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా మొకత్రావుపేట గ్రామా సర్పంచ్ కుస లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కుస లక్ష్మణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడుగా ఎన్నికై నందున బాధ్యత మరింత పెరిగిందని,మంత్రి లక్ష్మణ్ కుమార్ సహాయ సహకారంతో మండల పరిధిలోని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షుడు తటిపర్తి శైలందర్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ఏఈ ని సన్మానించిన రైతులు

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం విద్యుత్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి ని కలవచర్ల రైతులు సన్మానించారు. గ్రామంలో గత పది సంవత్సరాలుగా పరిష్కారం కానీ లోవోల్టేజీ సమస్యను తీర్చడమే కాకుండా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీంతో రైతులు ఏఈ మహేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. మంథని ఏడిఈ వంగల వెంకటనారాయణ ఏఈ ని అభినందించారు.

## మిత్రుడు నూతన సర్పంచ్ కు పూర్వ విద్యార్థుల సన్మానం..

**సూర్య బోయినపల్లి..**



బోయిన్పల్లి మండలం కేంద్రంలోని పదవ తరగతి 1989-90 పూర్వ విద్యార్థుల మిత్రుడు బొంగొని అశోక్ స్తంభం పల్లి గ్రామ నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా ఘనంగా పూర్వ విద్యార్థులు సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉయ్యాల వెంకటేశం, శ్రీపతి చంద్రమౌళి అన సూరి శ్రీనివాస్ చారి, మచ్చ తిరుపతి, విక్కుర్తి ఆంజనేయులు, స్వామిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కూడార్రై ఉత్సవం

**సూర్య కోరుట్ల టౌన్.**



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుచున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం 'కూడార్రై ఉత్సవము' ఇత్తడి గంగాలములో నైవేద్యంగా చేసిన ప్రసాదమును స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు బిర్నంది నరసింహాచారి నిర్వహించారు. ఉత్సవ కైంకర్య దాతలుగా సల్వాజి శ్యామ్ -స్వప్న, అంకం మధులిక సుధాకర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు,ఆలయ చైర్మన్ ఏతిరాజం నరసయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్,కటకం దివాకర్,కోట గంగాధర్, గోడికే రాములు, చిలివేరి విజయ్, చిట్యాల పద్మ ఈవో ఎం. విక్రమ్,జూనియర్ అసిస్టెంట్ పి.నరసయ్య కాంగ్రెస్ నాయకులు తిరుమల గంగాధర్,ఎంబేరి నాగభూషణం భక్తులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై కేసు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

చంపుతానని బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం జగిత్యాలకు చెందిన చిట్యాల జ్యోత్స్న కు ఆమె భర్త వినోద్ కుమార్ గత కొద్ది రోజులుగా గొడవ పడుతూ కుటుంబ సమస్యలతో బాధపడుతుందన్నారు. ఈ విషయాన్ని తనకు తెలిసిన రఘు ద్వారా పట్టణానికి చెందిన నరేందర్ అనే వ్యక్తికి తెలుపగా ఆతనికి తెలిసిన మహిళా సంఘ సంస్కర్త పొన్నం లావణ్య అనే మహిళ ఉందని, ఆమె ఫ్యామిలీ కౌన్సిలింగ్ చేస్తుందని చెప్పి జగిత్యాల పట్టణంలోని అరవింద్ నగర్ లో గల జయలక్ష్మి అపార్ట్మెంట్ కు పిలిచి అక్కడ నరేందర్, పొన్నం లావణ్య, సల్మాన్, మిట్టపల్లి రాజకుమార్, మరి కొంతమంది కలిసి ఫిర్యాదురాలితో పాటు ఆమె భర్తను ఫిర్యాదురాలు తండ్రి నరసయ్య ను కొట్టి భయభ్రాంతులకు గురి చేసి వారి వద్ద నుండి డబ్బులను ఫోన్ పే ద్వారా రూ. 34,000 చేయించుకుని, ఈ విషయం ఎవరికైనా చెబితే చంపుతామని బెదిరించి పంపించగా ఫిర్యాదురాలు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు పై వ్యక్తులపైన పట్టణ ఎస్ఐ సుప్రియ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు.

## లద్నాపూర్ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

**సూర్య సెంటినరీకాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లద్నాపూర్ భూనిర్వాసితుల గ్రామ సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ వనం రాంచందర్ రావు, కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు నూతన జీఎం సుంకర మధుసూదన్ ను వీరంతా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డ బాపు, గ్రామ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, గొర్రె నరేష్, కారుపాకల సదయ్య, కాసిపేట ఓదెలు, మెడగోని రాంచందర్, దుబాసీ రంగయ్య, వీరగోని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు.

## - క్రీడల ద్వారా స్నేహ భావం కలుగుతుంది. - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**

యువత చెడు అలవాట్లకు మాదక ద్రవ్యాలకు బానిస కావద్దనీ, క్రీడల ద్వారా స్నేహ భావం కలుగుతుందనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం చల్గల్ లో చల్గల్ ప్రీమియర్ లీగ్ సిపిఎల్ 2026 సీజన్ 1 కార్యక్రమానికి హాజరై క్రీడాకారులకు నూతన జెర్సీలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. చలిగల్ వాల్లంతరి క్షేత్రంలో 10 ఎకరాల్లో క్రీడమైదానం ఏర్పాటుకు



కృషి చేస్తున్నానని, జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ సైతం హామీ ఇచ్చారనీ ముఖ్యమంత్రి , క్రీడా శాఖ మంత్రి వద్ద చర్చించడం జరిగిందన్నారు. దేశానికి యువతరం సేవలు చాలా అవసరమని, ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో యువత భారత దేశంలో ఉందన్నారు.

యువత చెడు అలవాట్లకు మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు..క్రీడల ద్వారా స్నేహ భావం కలుగుతుందనీ, యువత ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,అబ్బూరి మల్లేశం గౌడ్,నలువల సురేష్, వెంకటేష్ ,కొప్పు మహేష్, బొనగిరి నారాయణ,దుమల రాజ్ కుమార్ ,మ్యకలపవన్,మేక పవన్ ,నరేష్, ఆర్గనైజర్ లు,గ్రామ యువత,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

### పదవులు, హొదాలు అవసరం లేదని నిరూపిస్తున్న మాజీ సర్పంచ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోతుల అశోక్, ఇదే గ్రామానికి చెందిన ఆరేపల్లి పోచయ్యలు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి వారి మృతి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతుల కుటుంబాలకు రూ. 2 వేలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట పోతుల సురేష్, మాడ తిరుపతి రెడ్డి, పోతుల నర్సయ్య, సూకాసి మొగిలి, ఒడ్డేపల్లి రమేష్, శ్రీను, గోపి, అంబాల నర్సింహులు, రాజేష్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

### ప్రగతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య, సెంటినరీకాలనీ**




రామగిరి మండలం సెంటినరీకాలనీలోని ప్రగతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి, పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేశారు అదేవిధంగా సంక్రాంతి పండుగ విశిష్టత లో భాగంగా భోగి మంటలు వేసి వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకు పాఠశాల కరస్పాండెంట్ అబ్బుకేశవరెడ్డి వారి సతీమణి స్వరూప భోగిపళ్ల స్నానం చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో హిందువులంతా మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ ముందుకెళ్లాలని విద్యార్థిని విద్యా ర్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గోవర్ధన్ రావు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### నూతన పాలకవర్గానికి సన్మానము చేసిన గౌడ సంఘం..

**సూర్య బోయినపల్లి..**

మండలంలోని తడగొండ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గము సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ,ఉపసర్పంచ్ చెపురి వెంకటేష్ , వార్డు సభ్యులను శ్రీ రేణుక ఎల్లమ్మ గౌడ సంఘం అధ్యక్షులు నాగుల ప్రశాంత్, గౌడ సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ మీరు నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.గౌడ సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు పలు విద్యుత్ సబ్ స్టేషన్ లో అంతరాయం..

**సూర్య బోయినపల్లి..**

నేడు 33 కే వి వట్టేముల ఫీడెర్ మరమ్మత్తులు ఉన్నందున మల్కా పూర్ కోరేం , స్థంభం పల్లి సబ్ స్టేషన్ లో ఆయ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు అనగా మల్కపూర్, తడ గొండ , అనంత పల్లీ , నల్ల గోండ , తిప్పయి పల్లి , కోరెం , బూరుగుపల్లి , దంద్ర పల్లీ, స్థంభం పల్లీ, గుండన్నపల్లి గల గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపవేయడం జరుగుతుంది. విని యోగ దారులు సహకరించగలరు సెస్ విద్యుత్ శాఖ ఏ ఈ ప్రశాంత్ తెలిపారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు ఘన సన్మానం.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు ఆదివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. మంథని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గత వారం రోజులుగా నిర్వహించిన వాసవి కన్యకా పరమేశ్వరి జీవిత చరిత్ర సప్తాహం ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ఘనంగా సన్మానించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనంతల రాజు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నలమాచి ప్రభాకర్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తాటిపల్లి దేవయ్య, గుండయ్య, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో ఆర్యవైశ్య కుల బంధువులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లన్న ఆలయం

### - ఆశ్చర్యానికి గురిచేసిన పోలీస్ భద్రత

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం నరసింగాపూర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మోహిని కుంట మల్లన్న స్వామి ఆలయము ఆదివారం రోజున భక్తులతో కిటకిటలాడింది సంక్రాంతి పర్వదినానికి సెలవులు రావడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి పట్నాలు బోనాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఇదిలా ఉండగా ఎన్నడు లేని విధంగా పోలీస్ భద్రత ఏర్పాటు చేయడంతో భక్తులు గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు పోలీస్ భద్రత ఏర్పాటు పట్ల ఆంతర్యం ఏమిటని ఒకరికొకరు ప్రశ్నించుకుంటున్నారు ఆలయానికి గతంలో ఉన్న కమిటీ పూజారుల మధ్య సమన్వయ లోపంతో షష్ఠి మాసంలో జరిగిన కళ్యాణ మహొత్సవంలో జరిగిన వాగ్వివాద జరగగా విషయం తెలుసుకున్న పోలీస్ అధికారులు సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై రమేష్ సమస్య పరిష్కారం కి కృషి చేశారని ఆలయం వద్ద అలాంటి సమస్య పునర్వృతం కాకుండా ఉండడానికి భద్రత ఏర్పాట్లు చేసి ఉంటారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇలాంటి పోలీస్ అధికారులు ఉన్నంత కాలము మండలము ప్రశాంతంగా ఉంటుందని ముందస్తు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారని గ్రామ ప్రజలు అంటున్నారు

### కిసాన్ నగర్ 28వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోటోజు అశోక్ ఆధ్వర్యంలో కిసాన్ నగర్ 28వ డివిజన్‌లో ఆదివారం జెండా ఆవిష్కరణ మహొత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ కార్పొరేషన్ డీసీసీ అర్బన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రోళ్ళ సతీష్, దికొండ శేఖర్ బాబు, మంద మహేష్, పొన్నాల రాజేష్, దేవరాజ్, విజయ్, ప్రశాంత్, నరేష్, శ్రీకాంత్, కిరణ్, చందు, అరుణ్, హరీష్, దిలీప్, లడ్డు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## యూత్ కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలోని అహ్మద్‌పుర చౌరస్తాలో కలీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ కార్యాలయాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించడం అభినందనీయమని, యువత ప్రజాసేవలో ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు హైమాద్ అలీతో పాటు మోసిన, మహమ్మద్ అమీర్, ఇమ్రాన్, ఇర్ఫాన్, ఖలీద్, సిరిపురం మనోజ్, చింతల కిషన్, రమేష్, మామిడి అనిల్, జాకీ, బషీర్, అతిఫ్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రారంభమైన సక్రాంతి క్రీడా పోటీలు



**సూర్య, రాయికల్**

మకర సంక్రాంతి పండగ సంబరాల్లో భాగంగా రాయికల్ మండలంలోని రామాజీపేట,కట్కాపూర్ గ్రామాల్లో వివిధ క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. రామాజీపేట గ్రామం లో యువత అందరూ కలిసి ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ గ్రామ పరిధిలో నిర్వహించడానికి ముందుకు రాగా వారి క్రికెట్ టోర్నమెంట్ కొరకు ప్రతి జట్టు సభ్యునికి క్రికెట్ జెర్సీలను గ్రామంలోని క్రీడలు అంటే ఉత్సాహం ఉన్న యువజన నాయకులు నాలుగు టీంలకు గాను ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,దుగ్యాల లక్ష్మీపతి రావు,పెండెల నరేష్,బోయిని నరేందర్ లు ముందుకు రాగా క్రీడా సామాగ్రి కొరకు దీకొండ విష్ణువర్ధన్ రావు, గొల్లపల్లి మనోహర్,సుకుమార్ రెడ్డి, ద్యాగ నాగరాజు,ఎట్టం చిన్నయ్య, ఆకుల సత్యం, విజయ్,ఉంగరాల రాజేష్,గ్రామ కార్యదర్శి మహేష్ చేయుతనిచ్చారు.ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ మోహన్,ఉ పసర్పంచ్ సుదీర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ హరీష్ రావు గ్రామ యువజన నాయకులు, క్రీడాకారుల తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతగల ద్యాగ నాగరాజు ,యాచమనేని శ్రీనివాసరావు సీనియర్ ఆటగాళ్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులకు మోక్షం

### - రూ. కోటి 90 లక్షలతో వంతెనల నిర్మాణం

### - ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో నెరవేరిన దశాబ్దాల కల

### - హర్షం వ్యక్తం చేసిన రెండు గ్రామాల ప్రజలు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం కొలనూర్ - రామన్నపేట గ్రామస్థుల ఏళ్లనాటి నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఆటంకంగా మారిన కల్వర్టు సమస్యను పరిష్కరిస్తూ కొత్త వంతెనల నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో ప్రభుత్వం రూ. కోటి 90 లక్షల నిధులను మంజూరు చేసింది. కాగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తుల మధ్య కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు.

ఈ సమస్యను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేరుగా శాసనసభ (అసెంబ్లీ) దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను ముఖ్యమంత్రికి వివరించి, ప్రత్యేక నిధులను మంజూరు చేయించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ కల్వర్టు పనులు పూర్తయితే కొలనూర్, రామన్నపేట ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.తమ గోడును ఆలకించి, అసెంబ్లీ సాక్షిగా పోరాడి నిధులు సాధించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రెండు గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వీరవేణి తిరుపతి యాదవ్,మాజీ సర్పంచ్ రషీద్, నూగూరి గణేష్, కమలాకర్,మాజీ ఎంపీటీసీ ప్రవీణ్,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నంలో ఘోర ప్రమాదం

## - కంటైనర్ కింద పడి తాడికల్ రైతు దుర్మరణం

**సూర్య, శంకరపట్నం:(11)**

కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం చోటుచేసుకున్న ఒక ఘోర ప్రమాదంలో ఓ రైతు ప్రాణాలు కోల్పోయారు. శంకరపట్నం మండల కేంద్రంలోని అండర్ ప్లై ఓవర్ సమీపంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ?స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన రాణవేణి హనుమంతు అనే రైతు ఆదివారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లేందుకు అండర్ ప్లై ఓవర్ కింద నుంచి రోడ్డు దాటుతున్నారు. ఈ క్రమంలో వేగంగా వచ్చిన ఒక కంటైనర్ వాహనం ఒక్కసారిగా ఆయన పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో హనుమంతు కంటైనర్ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. ?సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ?మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ?ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి డ్రైవర్ నిర్లక్ష్యం పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ?రెక్కాడితే గానీ డొక్కాడని సామాన్య రైతు హనుమంతు ఆకస్మిక మృతితో తాడికల్ గ్రామం



శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన మరణవార్త విన్న కుటుంబ సభ్యులు, బంధువులు ఘటనా స్థలంలో కన్నీరుమున్నీరుగా విలపించారు. జాతీయ రహదారిపై పెరుగుతున్న వేగం ఇలాంటి ప్రాణాలను బలిగొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# "30 ఏళ్ల"కు కలుసుకున్న "స్నేహబంధం"

## - గత స్మృతులను "మననం"చేసుకున్న మిత్ర బృందం.

## - "గురువులను" ఘనంగా "సన్మానించిన" విద్యార్థులు.

**సూర్య రామడుగు**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా30 ఏళ్లకు వారు చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికగా కలుసుకొని గత స్మృతులను మరణం చేసుకున్నారు. మరి వివరాలలోకి వెళితే కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని ప్రగతి పాఠశాలలో 1995 96 బ్యాచ్కి చెందిన ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు ఒకే వేదిక పైకి కలుసుకున్నారు. రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణతో పాటు ఉపాధ్యాయుల బృందం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఒక్కసారిగా కలుసుకున్న స్నేహితుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు వచ్చాయి. అనంతరం పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరు మాట్లాడుతూ చదువుకున్న కాలంలోగత స్మృతులను చిలిపి చేష్టలను మననం చేసుకున్నారు. గురువులు చెప్పిన మార్గదర్శకాలను అనుసరించాం కాబట్టే ఈరోజు ప్రతి ఒక్కరు ఒక్కో స్థాయిలో ఉన్నామని చెప్పుకొచ్చారు.అనంతరం పాఠాలు బోధించిన గురువులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు అన్నదానం రాధాకృష్ణ కరస్పాండెంట్ దాసరి గంగారెడ్డి ఆడెపు మనోజ్ కుమార్ జగన్మోహన్ నాగరాజు రమేష్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు మిత్ర బృందం పాల్గొన్నారు.

# విజ్ఞానం వినోదం రెండూ ముఖ్యమే..

## - సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్.

**సూర్య రామడుగు**




విద్యార్థులకు విజ్ఞానం వినోదం రెండూ ముఖ్యమేనని సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. విహారయాత్రలో భాగంగా హైదరాబాద్ లోని వండర్ లాను విద్యార్థులతో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పుస్తకాలతో కుస్తీపడే విద్యార్థులకు విహారయాత్రలతో కాస్త విరామం పొందుతారన్నారు. కార్యక్రమంలో టీచర్స్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్యకోనరావుపేట**

గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..ఆదివారం కోనరావుపేట మండలం భూక్యా రెడ్డి తండా గ్రామంలో నిర్వహించిన నూతన పాలకవర్గం ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..గ్రామస్తులు ప్రభుత్వ విప్ కు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.. అనంతరం సేవాలాల్ మహరాజ్ ను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు..నూతన



సర్పంచ్ పాలకవర్గం గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని,గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు..ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.ప్రజల మనస్సు గెలుచుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తండాల అభివృద్ధికి కృషి చేస్తుందని,ఇటీవల రూ.కోటి నిధులను సీసీ రోడ్డు నిర్మాణం కోసం మంజూరు చేశామని తెలిపారు..రానున్న రోజుల్లో కోనరావుపేట మండలన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు నరేష్ నాయక్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ఉప సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చేపూరి గంగాధర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నరసయ్య, ఆయా గ్రామాల సర్పంచులు లక్ష్మారెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు అజీమ్, నాగరాజు, మల్లారెడ్డి,గిరిజన నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్.

## - మాజీ మంత్రి సుద్దాల దేవయ్య.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేదల పాలిట ఆశాజ్యోతి అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి అసమానత అనే చీకటిని చీల్చి అన్ని వర్గాల జీవితాల్లో వెలుగుల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క అన్నారు. చాలామంది ఇప్పటికీ అంబేద్కర్ దళిత వాడు ఆ సమాజానికి చెందిన వాడు అని అంటుంటారు అంబేద్కర్ ప్రతి భారతీయునికి కుల మత భేదం లేకుండా సమాజానికి సమాన హక్కులు కలిగించిన మహోన్నతుడు అని అన్నారు. ఆయన ఆశయాలు చాలా గొప్పవి. ప్రతి ఒక్కరు పాటించి సమాజంను ఆదర్శవంతంగా తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమములో తనను భాగస్వామ్యం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. కార్యక్రమం నిర్వాహకులు నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు,ఆనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, మద్దెల నారాయణ . నకుమల్ల లక్ష్మీనారాయణ. గుడిసెల అశోక్ రాజు. మహీంద్రన్ హైకోర్టు అడ్వకేట్, సుద్దాల జగదీశ్వర్. కాయితి శ్రీనివాస్ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం,మేనేని రాగం రమేష్ అడ్వకేట్. రుద్ర మనోహర్. బొల్లం ప్రభాకర్. బత్తుల ప్రదీప్ పొన్నగంటి రాజయ్య. మేదరి శ్రీహరి. ముద్దమందాల ఆనంద్ ప్రవీణ్ కుమార్. కడమండ కమలాకర్. కడమండ వెంకటి. బుయ్య శాంతయ్య. సుంకరి పెల్లి అశోక్. బత్తుల రాజేందర్. మూగల జలంధర్. మీదిని రవి. సంకె మహేష్. దాసరి లచ్చయ్య. , వీర్ల కిషన్ రావు ,కంటె అంజయ్య ప్రధాన కార్యదర్శి పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం,రుద్ర మనోహర్, దుమాల గంగాధర్ జిల్లా దళిత సంఘాల సీనియర్ నాయకులు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పట్టుబడితే వదలడు మీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

## - రాజ్ ఠాగూర్ లాంటి ఎమ్మెల్యే దొరకడం రామగుండం ప్రజల అదృష్టం

## - ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ల

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఏదో చేయాలనే ఒక దృఢ నిశ్చయంతో, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు నెరవేరే వరకు వెనకడుగు వేయకుండా ప్రయత్నించే ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లాంటి ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గ ప్రజలకు దొరకడం ఇక్కడి ప్రజల అదృష్టమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం గోదావరిఖని పట్టణంలో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు, కష్టాలు వచ్చినా వాటికి జడియకుండా ముందుకు సాగే వ్యక్తి రాజ్ ఠాకూర్ అని కొనియాడారు. కాంగ్రెస్ భావజాలాన్ని పునికి పుచ్చుకొని, నిరుపేద ప్రజలకు ఏదో చేయాలని తపన, విద్యార్థి దశ నుండే పరిపక్వత కలిగిన నాయకుడి గా రాజ్ ఠాకూర్ ఎదుగుతూ వచ్చారని చెప్పుకొచ్చారు. పట్టు వదలని విక్రమార్కుడు అనేది భేతాళ కథలలోని విక్రమార్క మహారాజు కు సంబంధించినది అంశం అయినప్పటికీ ఆ మహారాజును మనం చూడలేదు కానీ, అచంచలమైన పట్టుదల, మొక్కవోని దీక్ష కలిగిన వ్యక్తి రాజ్ ఠాకూర్ అని అనడం చాలా తక్కువే అవుతుందని అన్నారు. రామగుండం ప్రాంతాన్ని మాంచెస్టర్ ఆఫ్ సిటీ గా, మెడికల్ హబ్, బిజినెస్ హబ్ గా మార్చేందుకు రాజ్ ఠాకూర్ పడుతున్న తపనకు తాము అండగా ఉంటామని, క్యాబినెట్ లో మూడో వంతు ఉన్న మంత్రులను ఇక్కడికి తీసుకువచ్చాడు అంటేనే ఆయన పట్టుదల, సంకల్పానికి నిదర్శనం ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రయత్నం లోపం లేకుండా ప్రత్యర్థులు ఆరోపణలు, విమర్శలు చేసినా వాటికి జడియకుండా నగరాన్ని సుందరంగా, అన్ని రకాల వసతులు, సౌకర్యాలను ప్రజలకు అందించాలనే రాజ్ ఠాకూర్ తపనకు తాము అండగా ఉంటామని మంత్రులు భరోసా, హామీ ఇవ్వడం కనిపించింది.

# సింగరేణి స్టేడియం పక్కన రూ.19 లక్షలతో డ్రైనేజ్ నిర్మాణం

## - కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం పక్కన సింగరేణి యాజమాన్యం డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించింది. రత్నాపూర్ గ్రామపంచాయతీ రాంనగర్ ప్రాంతంలోని స్టేడియం గోడను ఆనుకొని జోన్-1 మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఈ డ్రైనేజ్ నిర్మిస్తున్నారు. తెలంగాణ చౌరస్తా నుండి జోన్-1 ఆఖరి లైన్ వరకు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో తారు రోడ్డు ఉంది. ఇక జోన్-1 నుంచి రాంనగర్ మూలమలుపు వరకు రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అప్పటి,ఇప్పటి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో రూ.10 లక్షల తో సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ క్రమంలో సిమెంట్ రోడ్డు పక్క నుంచి సింగరేణి స్టేడియం గోడ ఉండడంతో



రాశీనగర్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మురికి నీరుతో ఈ ప్రాంతమంతా బురద మయమై, చెత్తాచెదారం పేర్కొని పోయి, పందుల స్వైరవిహారం తో దుర్వాసన వెదజల్లుతోంది. ఈ క్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్ టి యూసీ యూనియన్ నాయకులు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు దీంతో అప్పటి జీఎం నరేంద్ర సుధాకర్ రావు ఈ నిధులు కేటాయించారు. దీంతో ప్రస్తుత జీఎం సంకర మధుసూదన్ ఆధ్వర్యంలో సివిల్ డీజీఎం బి. రాజేంద్రకుమార్ పర్యవేక్షణలో సూపర్వైజర్లు ఎండీ యాకూబ్ పాషా, బెల్లం శ్రీనివాస్,ఎంజీటి శ్రీనివాస్ పనులు చేయించుతున్నారు. 350 మీటర్ల దూరం వరకు నిర్మించే ఈ డ్రైనేజ్ పనులకు రూ.19 లక్షల నిధులు కేటాయించారు. 4 నెలల లోపు ఈ పనులు పూర్తి చేయాలి. ఈ డ్రైనేజ్ నిర్మాణం తో రాంనగర్ ప్రాంతంలో మురికి నీరు బయటికి వెళ్లడానికి అనేక ఇబ్బందులు తీరిపోతాయని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ భార్గవ్ ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మనీతేజ తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ-3 యజమాన్యం కు, ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నియంత్రణ కోల్పోయి కల్వర్టులో పడ్డ లారీ...

### - సురక్షితంగా బయటపడ్డ డ్రైవర్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక నుండి ఇసుక లోడుతో వెళ్తున్న ఓ లారీ ప్రమాదానికి గురైంది. రెడ్డిపల్లి - అచ్చంపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు వద్ద డ్రైవర్ లారీని రివర్స్ తీస్తున్న క్రమంలో ఒక్కసారిగా నియంత్రణ తప్పి కల్వర్టులోకి దూసుకెళ్లింది. ?ఈ ప్రమాద సమయంలో లారీ ఒక పక్కకు ఒరిగిపోయినప్పటికీ, అదృష్టవశాత్తూ డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న ప్రయాణికులు వెంటనే స్పందించి, లారీలో చిక్కుకున్న డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీశారు. ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై స్థానికులు స్పందిస్తూ... ఇసుక తరలించే క్రమంలో డ్రైవర్లు అతివేగాన్ని తగ్గించి, అప్రమత్తంగా వాహనాలు నడపాలని కోరారు. ముఖ్యంగా ఇరుకైన కల్వర్టులు, మలుపుల వద్ద జాగ్రత్తగా ఉండాలని, ప్రాణాల కంటే ఏది ముఖ్యం కాదని హితవు పలికారు.

## వెలిచాలలో ముగ్గుల పోటీలు.

**సూర్య, రామడుగు**



సంక్రాంతి పండుగ వివేకానందుని జయంతి పండుగల సందర్భంగా రామడుగు మండలం వెలిచాల గ్రామంలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రామడుగు మండల మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు వీర్ల కవిత వెంకటేశ్వరరావు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద సారగమ్మ గుడి వద్ద జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ వద్ద మహిళలు అందంగా ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలతో వీర్ల కవిత మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు వీర్ల కవిత ప్రారంభించారు.

## ఓడినా గెలిచినా నేను ప్రజల మనిషినే, ప్రజల మధ్యనే నా జీవితం

### - సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఓడినా గెలిచినా నేను ప్రజల మనిషినే, ప్రజల మధ్యనే నా జీవితమని సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి అన్నారు. కమాన్ పూర్ మండలంలోని పలు పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకుల తో పాటు ఆర్థిక సాయంను ఆదివారం అందజేశారు. నాగారం గ్రామపంచాయతీ లింగాల పరిధిలోని గుజ్జుల రమేష్ గౌడ్ కాన్సర్ తో బాధ పడుతున్న విషయం తెలుసుకొని ఆయన పరామర్శించి, వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం,నిత్యావసర సరుకుల తో పాటు రూ.2000/- ఆర్థిక సాయం అందజేశారు. పెంచికల్ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్ కాలనీకి చెందిన ఇరుగురాల సర్వయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా, పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం అందజేశారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఓల్డ్ అంబేద్కర్ కాలనికి చెందిన చిప్పకుర్తి పోషమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ వోద్నాల శ్రీనివాస్, సాగి శ్రీధర్ రావు, సాగి ఉపేందర్ రావు, మల్యాల కుమార్, పొట్ల సతీష్, చొప్పరి శ్రీనివాస్, తాళ్ల కనకయ్య, కొంపెల్లి తిరుపతి, తూముల వెంకటేష్, కాంపెల్లి శశి, చిప్పకుర్తి శివలింగం, హర్షవర్ధన్, ఇరుగురాల రమేష్, లక్ష్మణ్, రాకేష్, పాల్గొన్నారు.

## సీ-2 క్వార్టర్లలో మురుగునీరు పోవడానికి డ్రైనేజ్ నిర్మించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లోని సీ-2 క్వార్టర్లలో మురుగు నీరు /మురికి నీరు పోవడానికి డ్రైనేజీ నిర్మించాలని ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సంకర మధుసూదన్ కు రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతి పత్రం అందజేశారు. సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్లలో మురుగునీరు పోవడానికి డ్రైనేజ్ లేక తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని ఆమె తెలిపారు. మా గ్రామమైన రత్నాపూర్ పరిధిలో సింగరేణి సి-2 క్వార్టర్స్ ఉన్నాయి. వీటికి సంబంధించి మురికి నీరు / మురుగు నీరు అంతా ప్రెస్ క్లబ్ వెనుకవైపు చేరి భారీగా నిల్వ ఉంటుంది. ఈ మధ్య కాలంలో జిల్లా కలెక్టర్ కూడా పరిశీలించడం జరిగింది. అదే విధంగా సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు తాత్కాలికంగా ఈ నీరు పైపులు వేసి జనరేటర్ ద్వారా తొలగించారు. ఈ మురుగునీరు / మురికినీరు బయటకు వెళ్లడానికి ప్రత్యేక డ్రైనేజ్ నిర్మించాలని కోరారు.





## మహాత్మనగర్‌లో వైభవంగా ముగ్గుల పోటీలు

**సూర్య, తిమ్మాపూర్**

అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ ఆధ్వర్యంలో మహాత్మనగర్ గ్రామ పంచాయతీలోని మహిళలకు ముగ్గుల పోటీలు కన్నుల పండుగగా సాగాయి. గ్రామ సంప్రదాయాలను, కళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రాంగణంలో ముగ్గులు రంగురంగుల హరివిల్లును తలపించాయి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ సంపత్ పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. గ్రామంలో నెలకొన్న ఈ పండుగ వాతావరణం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ వేడుకలో ఉపసర్పంచ్ ఎల్లారెడ్డి, వార్డు మెంబర్లు,పారమిత స్కూల్ డైరెక్టర్స్ ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, గ్రామ పెద్దలు, పారమిత స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీదారులను ఉత్సాహపరిచారు.

## వడ్డే ఓబన్నకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య సమర యోధులు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమం లో పాల్గొని చిత్ర పటానికి పూలు సమర్పించి,ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్,రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు వల్లెపు మొగిలి గారు,వడ్డెర నాయకులు బాపి రాజు,గంగాధర్,మల్లేశం,నక్కల కప్పల శ్రీకాంత్,ప్రవీణ్, వడ్డెర సంఘం నాయకులు,అధికారులు, పాల్గొన్నారు.

## వైభవంగా గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం.....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో చెన్నకేశ్వర ఆలయంలో జరిగే శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం చెరుకు మహేందర్ రెడ్డి పద్మజ దంపతుల ఆధ్వర్యంలో మొగుసాల ప్రశాంతి మహేందర్ రెడ్డి ల చేతుల మీదుగా గోదాదేవి కల్యాణం వేదపండితులు కృష్ణమాచారి , సత్యనారాయణ ల మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత కన్నుల పండుగ జరిపించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమ పూజ లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలాపూర్ లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు.

### - సర్పంచ్ మోడీ రవీంద్ర ఆధ్వర్యంలో..



**సూర్య, రామడుగు**

తిర్మలాపూర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలులి స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగ ఆదివారం రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామంలో నీ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ మోడీ రవీందర్ గారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఫోటోకు పూల మాలలు వేసి జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద వారి బాటలో నడవాలని ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచి కార్య క్రమాలు చేపట్టాలని తెలిపారు. కార్య క్రమంలో ఉప సర్పంచ్ కట్ల రాములు, వార్డు సభ్యులు బక్కశెట్టి రాజయ్య, తడగొండశేఖర్,నీలం పరశు రామ్, పన్యాల విద్యా సాగర్ నాయకులు మాజీ సర్పంచ్ పోకాల రాములు, తడగొండ త్రినాథ్ వర్మ, బైరి అంజి,పాదం సాగర్, శ్రీనివాస్,తిరుపతిపాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, రుద్రంగి**

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు దెగవత్ తండా గ్రామంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆదివారం రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ తీపిరెడ్డి మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం శరీర దృఢత్వం కలుగుతుందన్నారు. దెగవత్ తాండ గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు క్రీడల్లో గెలుపోవటంలో స్వీకరించి భవిష్యత్తులో గెలుపే లక్ష్యంగా కొనసాగాలని సూచించారు. రానున్న రోజుల్లో మానాల తో పాటు గిరిజన గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, గ్రామస్తులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.